విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 80 | గురువారం, అక్టోబర్ 17, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

ఎక్కడి వారు అక్కడికి వెళ్లాల్సిందే!

తెలంగాణ అయితే ఏంటి? ఏపీ అయితే ఏంటి?

ముందు రిపోర్ట్ చేయండి.. తర్వాత విచారిస్తాం

ఐఏఎస్ అధికారులు అయితే.. స్టే ఇవ్వాలా?

ప్రతిసారీ జోక్యం చేసుకుంటే పాలనకు ఇబ్బంది

మీరు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

ఏడుగురు ఐఏఎస్‌లకు స్పష్టం చేసిన హైకోర్టు

డీవోపీటీ ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ

స్టే కోసం ఐఏఎస్ అధికారుల పట్టు

పిటిషన్లను కొట్టివేసిన న్యాయస్థానం

ఆంధ్రప్రదేశ్‌కు వాకాటి కరుణ,

ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్ రోస్

తెలంగాణకు సృజన, శివశంకర్, హరికిరణ్

హైదరాబాద్, అక్టోబరు 16 : క్యాడర్ వివాదంలో ఉన్న ఐఏఎస్ అధికారులకు హైకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 16న ఎవరికి కేటాయించిన రాష్ట్రాల్లో వారు రిపోర్ట్ చేయాలంటూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరుతూ ఏడుగురు ఐఏఎస్ అధికారులు హైకోర్టులో బుధవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ ధర్మాసనం అంగీకరించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత పిటిషన్లను విచారణకు స్వీకరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఐఏఎసలు అయినంత మాత్రాన స్టే ఇవ్వాలా? అని ప్రశ్నించింది. వాణీప్రసాద్, వాకాటి కరుణ, ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్ (తెలంగాణ), జి.సృజన, లోతేటి శివశంకర్, సి.హరికిరణ్ (ఏపీ) ఎవరి రాష్ట్రాల్లో వారు రిపోర్ట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఇచ్చిన ఉత్తర్వులపై

(మిగతా 2వ పేజీలో)

ఇసుక సమస్య పరిష్కారం కావాలి: సీఎం చంద్రబాబు



ఇసుక అంశంలో మంత్రులు, ఎమెల్యేలు జోక్యం చేసుకుంటున్నట్టు ఆరోపణలు

నేటి క్యాబినెట్ సమావేశంలో ఇసుక అంశంపై చంద్రబాబు సీరియస్!

ఇసుక, మద్యం అమ్మకాల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టీకరణ

సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం జరిగింది. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇసుక అంశంలో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలపై చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. ఉచిత ఇసుక విధానం, మద్యం అమ్మకాల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఉచితంగానే ఇసుక పంపిణీ చేస్తోందని, అయినప్పటికీ ఇసుక పొందడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇసుక విషయంలో రవాణా చార్జీలు మినహా మరే ఇతర రుసుములు ఉండకూడదని స్పష్టం చేశారు. వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు ఇసుక సమస్య పరిష్కారం కావాలని పేర్కొన్నారు. కొందరు దళారుల వల్ల ప్రజలకు ఇసుక భారంగా మారుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఉచిత ఇసుక విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని మంత్రివర్గానికి స్పష్టం చేశారు.

బకాయిలున్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వబోం

ఉపేక్షించేది లేదు.. కఠిన వైఖరి అవలంబిస్తాం

మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో నిర్ణయం

సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే వచ్చేది 58% బియ్యమే

నష్ట పరిహారం చెల్లించాలని కోరిన రైస్ మిల్లర్లు

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు ఆకస్మిక వరద హెచ్చరికలు

బంగాళాఖాతంలో వాయుగుండం

నెల్లూరుకు 370 కి.మీ దూరంలో కేంద్రీకృతం

భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ

నా ఫామ్‌హౌస్ అక్రమమైతే కూల్చేయండి: కేటీఆర్

తెలంగాణభవన్: హైడ్రాను అడ్డు పెట్టుకుని బిల్డర్లు, వ్యాపారవేత్తల నుంచి రేవంత్ సర్కార్ వసూళ్లకు పాల్పడుతోందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే, సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రినా? లేక బీజేపీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ దిక్కుమాలిన పాలన వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది అంటూ ఘాటు విమర్శలు చేశారు. నేడు తెలంగాణభవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణభవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'బిల్డర్లను బెదిరించేందుకే హైడ్రాను తీసుకువచ్చారు. వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రాను తీసుకొచ్చింది. హైడ్రా పేరుతో వసూలు జరుగుతున్నాయని ఎంఐఎం వాళ్ళు కాంగ్రెస్ నేతలను కొట్టారు. అఖిలపక్షం సమావేశం కాదు.. మూసీ

(మిగతా 2వ పేజీలో)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన

మార్పు ఇదే: హరీశ్‌రావు

ఉన్న పథకాలను బంద్ పెట్టడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని విమర్శ

అభివృద్ధి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపాటు

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్న హరీశ్ రావు

ఉగ్రవాదంపై పాకిస్థాన్‌కు జైశంకర్ చురకలు

ఇస్లామాబాద్‌లో జరుగుతున్న ఎస్‌సీఓ సదస్సు

భారత ప్రతినిధి బృందానికి మంత్రి జైశంకర్ సారథ్యం

ఈ సమావేశంలో ఉగ్రవాదంపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి

సరిహద్దుల వెంబడి తీవ్రవాదం ఉంటే దేశాల మధ్య సహకారం వృద్ధి చెందదని వ్యాఖ్య

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో పాల్గొనేందుకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ పాకిస్థాన్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన ఇస్లామాబాద్‌లో జరుగుతున్న ఈ సదస్సులో భారత ప్రతినిధి బృందానికి జైశంకర్ సారథ్యం వహిస్తున్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి... పరోక్షంగా పాక్‌కు చురకలు అంటించారు. సరిహద్దుల వెంబడి ఉగ్రవాదం, తీవ్రవాదం ఉంటే దేశాల మధ్య

(మిగతా 2వ పేజీలో)

ఎక్కడి వారు అక్కడికి వెళ్లాల్సిందే!

స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. క్యాట్‌లో నవంబరు 4న విచారణ ఉన్న నేపథ్యంలో అప్పటివరకైనా రిలీవ్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న విజ్ఞప్తిని సైతం ధర్మాసనం తోసిపుచ్చింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు విద్యాసాగర్, వి.మల్లిక్, కేఆర్‌కేవీ ప్రసాద్, లక్ష్మీనర్సింహ తదితరులు వాదనలు వినిపించారు. పిటిషనర్ల వాదనలను వ్యక్తిగతంగా విని స్టేకింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఇదే ధర్మాసనం డీవోపీటీకి ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. పిటిషనర్లకు ఆ అవకాశం ఇవ్వకుండా, ఏకసభ్య కమిటీ రిపోర్ట్ అందజేయకుండా, ఏకపక్షంగా డీవోపీటీ ఈ నెల 16న వారివారి రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం చెల్లదని పేర్కొన్నారు. 'సోమేశ్‌కుమార్' తీర్పునకు పిటిషనర్ల కేసులకు సంబంధం లేదన్నారు. ఆయా అధికారుల సేవలు తామే వినియోగించుకుంటామని.. వారిని రిలీవ్ చేయడానికి 15 రోజుల సమయం కావాలని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు ఇచ్చిన లేఖలను ధర్మాసనానికి సమర్పించారు. డీవోపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకుండా నవంబరు 4కు వాయిదా వేసిందని..అప్పటివరకైనా రిలీవ్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో క్యాట్ ఉత్తర్వులపై స్టే ఇచ్చి హైకోర్టే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. ఏకసభ్య కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను మూడు నెలలపాటు పెండింగ్‌లో ఉంచి ప్రస్తుతం ఆకస్మికంగా డీవోపీటీ నిర్ణయం తీసుకోవడంలో అర్థం లేదని తెలిపారు. డీవోపీటీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ నర్సింహశర్మ వాదనలు వినిపిస్తూ.. ఉద్యోగులను కేటాయించే పని కోర్టుది కాదని, కేంద్రం నిర్ణయమే అంతిమమని పేర్కొంటున్న 'సోమేశ్‌కుమార్' తీర్పు దీనికి ఆధారంగా ఉందని గుర్తుచేశారు. ముందు పిటిషనర్లు ఎక్కడివారు అక్కడ రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన లేఖలపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుందన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. "ముందు ఎక్కడివారు అక్కడికి వెళ్లి రిపోర్ట్ చేయండి. ఆ తర్వాత పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం. ఇప్పుడు పనిచేస్తున్న రాష్ట్రాల్లోనే అధికారులను ఉంచాలని.. రిలీవింగ్‌కు కొంత సమయం ఇవ్వాలని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు కేంద్రానికి లేఖలు ఇచ్చాయి. వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు ఇస్తాం. ఆ తర్వాతైనా పరస్పర డిప్యుటేషన్ కోరుకోవచ్చు. స్టే ఇచ్చుకుంటూ పోతే ఈ వివాదానికి అంతు ఉండదు. ఇప్పుడు క్యాట్ స్టే ఇవ్వలేదని హైకోర్టుకు వచ్చారు. ఆ తర్వాత క్యాట్ ఇచ్చే తుది తీర్పుపై మళ్లీ వస్తారు. ఇలా పొడిగించుకుంటూ పోతే ఎలా? సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలకు సైతం విలువ ఉండాలి. వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశిస్తాం. ఐఏఎసలు అయినంత మాత్రాన.. అడిగిన వెంటనే స్టే ఇవ్వాలా? ఐఏఎసలైనా, ప్రభుత్వ ఉద్యోగులనైనా కోర్టులు కేటాయించలేవు. అక్రమంగా, అన్యాయంగా కేటాయింపులు చేసినప్పుడు మాత్రమే జోక్యం చేసుకోగలం. ఐఏఎస్ పోస్టులు కేంద్రం పరిధిలో ఉంటాయి. చట్టప్రకారం కేంద్రమే కేటాయింపులు చేపడుతుంది. ప్రతిసారి జోక్యం చేసుకుంటే పరిపాలనకు ఇబ్బందులు కలుగుతాయి. మీరున్నది ప్రజల కోసం. వారికి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. మీరు పెద్ద అధికారులని అడిగినప్పుడల్లా స్టే ఇవ్వలేం. ఏపీ అయితే ఏంటి? తెలంగాణ అయితే ఏంటి? ఎక్కడైనా పని చేయవచ్చు" అని వ్యాఖ్యానించింది. అధికారులు ఎక్కడివారు అక్కడ రిపోర్ట్ చేస్తే పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడానికి ధర్మాసనం మొగ్గుచూపింది. పిటిషనర్లు మధ్యంతర ఉత్తర్వుల కోసం పట్టుబట్టడంతో వాదనలను రికార్డు చేసిన ధర్మాసనం.. పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. కేంద్రం చేసిన కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేమని, అనవసర జోక్యం వల్ల పరిపాలనకు ఇబ్బందులు వస్తాయని తీర్పులో స్పష్టంచేసింది.

బకాయిలున్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వబోం

ఉపేక్షించేది లేదు.. కఠిన వైఖరి అవలంబిస్తాం

మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో నిర్ణయం

సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే వచ్చేది 58% బియ్యమే

నష్ట పరిహారం చెల్లించాలని కోరిన రైస్ మిల్లర్లు

హైదరాబాద్, అక్టోబరు 16 : గత కొన్ని సీజన్లుగా బియ్యం బకాయిలున్న రైస్‌మిల్లర్లకు వానాకాలం సీజన్‌లో ధాన్యం ఇవ్వకూడదని ధాన్యం సేకరణ పాలసీ- 2024పై నియమించిన మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయించింది. బియ్యం బకాయిదారుల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేదిలేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం మంత్రివర్గ ఉపసంఘం రెండోసారి సమావేశమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యం బకాయిలున్న రైస్‌మిల్లర్లు... వెంటనే ప్రభుత్వానికి బియ్యం అప్పగించాలని సూచించారు. ధాన్యం కేటాయించే సమయంలో రైస్‌మిల్లర్ల గత చరిత్ర, రికార్డులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రైస్‌మిల్లర్ల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. దొడ్డు ధాన్యం 100 కిలోలు మిల్లింగ్ చేస్తే... 67 కిలోల బియ్యం వస్తాయని, కానీ సన్న ధాన్యం 100 కిలోలు ఉడిస్తే... 58 కిలోల సన్నబియ్యం మాత్రమే వస్తాయని రైస్‌మిల్లర్లు వివరించారు. 9 కిలోల మేర తమకు నష్టం వాటిల్లుతున్నందున క్వింటాల్‌కు రూ.300 నష్ట పరిహారం ఇవ్వాలని రైస్‌మిల్లర్లు కోరారు. గత ప్రభుత్వ హయాం నాటి రవాణా, కస్టోడియన్, మిల్లింగ్ చార్జీల బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని, వాటిని తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చారు. సన్న ధాన్యం మిల్లింగ్‌కు సంబంధించి మిల్లర్లు లేవనెత్తిన అంశంపై చర్చించి, నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో రైస్‌మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, ధాన్యాన్ని ఎక్కడికక్కడ అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తాము ప్రయత్నిస్తున్నామని, ఇకపై అలాంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బకాయిలు లేని మిల్లర్లకు ధాన్యం ఇచ్చే క్రమంలో ఎలాంటి గ్యారెంటీ తీసుకోవాలనే అంశంపైనా చర్చలు జరుగుతున్నాయని 'ఆంధ్రజ్యోతి'కి మంత్రి ఉత్తమ్ తెలిపారు.

ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0

ఎంట్రప్రెన్యూర్‌లకు భారీ ప్రోత్సాహకాలు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, డ్వాక్రాలకు ప్రాధాన్యం

అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలే లక్ష్యం.. 30 వేల కోట్ల పెట్టుబడులు,

3 లక్షల ఎంఎసఎంఈ యూనిట్లు.. 3 లక్షల ఉద్యోగాలు, 1500 కోట్ల యూఎస్ డాలర్ల ఎగుమతులే లక్ష్యం



అమరావతి, అక్టోబరు 16 : 'వాల్యూ ఎడిషన్, వాల్యూ చెయిన్‌ను పెంచడానికి ఎంట్రప్రెన్యూర్‌లను ప్రోత్సహించాలి. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలు, సహకార సంఘాలకు ప్రాధాన్యమివ్వాలి'... ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0లో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు ఇవి. ఈ లక్ష్యాల సాధనకు అనుసరించాల్సిన పద్ధతులను, ఇవ్వాల్సిన రాయితీలను, ప్రోత్సాహకాలను విపులీకరిస్తూ ప్రవేశపెట్టిన పాలసీని బుధవారం కేబినెట్ ఆమోదించింది. ఇదే పాలసీలో విధాన లక్ష్యాలనూ నిర్దేశిస్తూ ప్రాతిపాదించారు. 'ఎంఎసఎంఈలతో పాటు పెద్ద వ్యాపారులకూ తగిన ప్రోత్సాహాలు ఇవ్వాలి. అన్ని కేటగిరీల్లోనూ సాధారణ రాయితీలను అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం ఎంఎసఎంఈలకు, రూ.51-100 కోట్ల మధ్య పెట్టుబడులు పెట్టే వ్యాపారులకు, రూ.100 కోట్లపైన పెట్టుబడి పెట్టే వ్యాపారులకు విద్యుత్ ఖర్చు, నికర స్టేట్ జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదించారు. ఫుడ్ ప్రాసెసింగ్ కింద తయారీ రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలి. తయారీ, సేవల రంగంలో 3 లక్షల ఎంఎసఎంఈ యూనిట్లు నెలకొల్పాలి. తయారీ రంగంలో 3 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం నుంచి 15 బిలియన్ల యూఎస్ డాలర్ల ఉత్పత్తులు ఎగుమతి చేయాలి. మూడు గిరిజన జిల్లాలను ఆర్గానిక్ జోన్లుగా ప్రకటించాలి. మామిడి, అరటి, జీడిపప్పు ఉత్పత్తులకు ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ సాంకేతికత, నాణ్యత ధ్రువీకరణలో పరిశోధన, అభివృద్ధికి రూ.250 కోట్ల కార్పస్‌ఫండ్ వెచ్చించాలి' అని నిర్దేశించుకున్నారు. పాలసీలో ఔత్సాహిక పారిశ్రామికులకు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ద్వితీయ, తృతీయ శ్రేణి ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8 కోట్లలోపు సంస్థలు మూలధన రాయితీపై 10% కంటే ఎక్కువ రాయితీని క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించింది. ఇందులో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రత్యేక దివ్యాంగులకు 10% అదనపు మూలధన రాయితీ లభించనున్నది. రూ.100 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులకు టైలర్ మేడ్ ఇన్సెంటివ్‌లు ఇస్తామని పాలసీలో పేర్కొన్నారు. కోల్డ్‌చైన్, ఈ రేడియేషన్, కబేళా, టెస్టింగ్ ల్యాబ్‌లకూ ప్రోత్సాహాలు లభించనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో చిన్న తరహా(నానో) పార్కులకు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లకూ సాధారణ మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో కొత్త ఆహారశుద్ధి పథకం కింద రెండేళ్లలో ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్లకు రూ.50 లక్షల పెట్టుబడిలో 25%, ద్వితీయ, తృతీయ ప్రాసెసింగ్ యూనిట్లకు రూ.5 కోట్ల పెట్టుబడికి రెండేళ్లలో 35% ఇన్సెంటివ్‌లను ప్రతిపాదించారు. రూ.3 కోట్ల పెట్టుబడి యూనిట్లకు టెక్నాలజీ అప్‌గ్రేడేషన్‌కు రెండేళ్లలో 35%, రూ.2 కోట్ల పెట్టుబడి యూనిట్లలో వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద రెండేళ్లలో 50%, రూ.15 కోట్ల పెట్టుబడితో ఆధునిక కబేళాల ఏర్పాటుకు రెండేళ్లలో 50%, పీఎంఎఫఎంఈ కింద అర్హత ఉన్న ప్రాజెక్ట్‌ల్లో రూ.10 లక్షల పెట్టుబడి యూనిట్లకు 10%, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం రూఫ్ టాప్ సోలార్‌కు ప్రోత్సాహాలు అందించనున్నారు.

అన్ని విభాగాల్లో సాధారణ రాయితీలు

ఏడాదికి రూ.లక్ష పెట్టుబడి గల సూక్ష్మ స్థాయి పరిశ్రమలు, రూ.5లక్షల పెట్టుబడి పెట్టే చిన్న పరిశ్రమలు, రూ.15 లక్షల పెట్టుబడి పెట్టే మధ్యస్త పరిశ్రమలకు ఆరేళ్లపాటు యూనిట్ విద్యుత్ రూపాయి చొప్పునఇంధన చార్జీలు రీయింబర్స్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. వార్షిక పెట్టుబడిలో 5% టర్నోవర్ కింద ఆరేళ్ల పాటు స్టేట్ జీఎస్టీనీ రీయింబర్స్ చేయాలని ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో ప్రతిపాదించారు.



చంద్రబాబు రక్షణకు సీఆర్‌పీఎఫ్

అమరావతి, అక్టోబరు 16 : ముఖ్యమంత్రి చంద్రబాబు రక్షణ బాధ్యతలు ఇకపై సీఆర్‌పీఎఫ్ చూసుకుంటుంది. తిరుపతిలోని అలిపిరిలో చంద్రబాబుపై నక్సల్ దాడి (2003 అక్టోబరు) జరిగినప్పటి నుంచి, గత 21 సంవత్సరాలుగా ఆయనకు రక్షణగా ఉన్న ఎన్ఎసజీ....ఇక ఉగ్రవాద చర్యల నిరోధానికే పరిమితం కానుంది. దానిస్థానంలో సీఆర్పీఎఫకు బాధ్యతలు ఇవ్వాలని కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. చంద్రబాబుతో పాటు మరో ఎనిమిది మంది కూడా ఈ కేటగిరీలో ఉన్నారు. వీరందరినీ సీఆర్పీఎఫ్ భద్రతా వలయంలోకి తీసుకురానున్నారు. సీఆర్పీఎఫ్ విభాగంలో వీఐపీ భద్రతా అవసరాల కోసం ఆరు బెటాలియన్లు ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏడుకు పెంచనున్నారు. ఇప్పటికే మంత్రి లోకేశ్‌కు సీఆర్పీఎఫ్ బలగాలు రక్షణ కల్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఎన్ఎసజీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్లాక్ క్యాట్స్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ రక్షణలో ఎన్ఎసజీ గార్డ్స్ ధైర్యం, తెగువ, స్ఫూర్తికి నమస్కరిస్తున్నా.. అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు ఆకస్మిక వరద హెచ్చరికలు

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు దూసుకువస్తోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 280 కిలోమీటర్లు, నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాయుగుండం పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. దీని ప్రభావంతో ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా, పెన్నా నది పరీవాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇప్పటికే సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 2 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగినట్టు ప్రభుత్వం వెల్లడించింది. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపింది.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదే: హరీశ్‌రావు

ఉన్న పథకాలను బంద్ పెట్టడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని విమర్శ

అభివృద్ధి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపాటు

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్న హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు... ఉన్న పథకాలు నిలిపివేయడమేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.5 కోట్లు ఇస్తామని బడ్జెట్‌లో చెప్పిన ప్రభుత్వం... ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రెండు బతుకమ్మ చీరలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఒక్కటి కూడా ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. రూ.15 వేలు రైతుబంధు ఇస్తానని చెప్పి గుండుసున్నా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కంటే మంచి కిట్ ఇస్తానని చెప్పి పేద గర్భిణీలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఆగస్ట్‌లోనే వేయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చినా వేయలేదని మండిపడ్డారు. చేప పిల్లలకు బడ్జెట్ కూడా కేవలం రూ.16 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముఖ్య నేతల కోసం ఓఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మార్చారని హరీశ్ రావు ఆరోపించారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంతమంది నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. దక్షిణ భాగాన్ని కేంద్రం నిర్మించాలని, కానీ కావాలనే రాష్ట్ర ప్రభుత్వం తాము నిర్మిస్తామని చెబుతోందన్నారు.

నా ఫామ్‌హౌస్ అక్రమమైతే కూల్చేయండి: కేటీఆర్

పరివాహక ప్రాంతంలో ప్రజలతో మీటింగ్ పెట్టాలి. పార్టీల అభిప్రాయాలు కాదు.. ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉంది. అక్రమ నిర్మాణమైతే.. నా ఫాంహౌస్‌ను కూల్చేయండి. పేదల కడుపు కొట్టకుండా మూసీ సుందరీకరణ చేసుకోవచ్చు. మూసీకి పురిట్లోనే గండి కొట్టి.. హైదరాబాద్ వచ్చి సుందరీకరణ అంటున్నారు. దామగుండం నేవీ రాడార్ స్టేషన్స్‌కు అమెరికా, యూకే లాంటి దేశాలు వాడటం లేదు. పర్యావరణ ప్రేమికుల సూచన మేరకు కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్స్ ఆలోచనను విరమిం చుకున్నాం. సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్య మంత్రినా? లేక బీజేపీలో ఉన్నారా?. ఉన్నట్టుండి రేవంత్‌కు దేశరక్షణ గుర్తొచ్చింది. గతంలో ఆర్మీలో ఏమైనా రేవంత్ పనిచేశాడా?. మూసీ నది పరివాహక ప్రజలకు 50 ఏండ్ల కిందట ప్రభుత్వమే పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్లు చేసి ఇచ్చింది. వారి చేత నల్లా బిల్లు, కరెంట్ బిల్లు కట్టించుకుంది. మూసీ సుందీరకరణ, హైడ్రా ఏదైనా కావొచ్చు.. ఏదైనా సరే.. నిర్దిష్టమైన ఆలోచన, పద్ధతి, ప్రణాళిక లేదు. మూసీ పేరిట జరుగుతున్న దోపిడీ ఏదైతే ఉందో దాన్ని వివరంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం. దిక్కుమాలిన పాలన వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. సీఎం దివాలాకోరు మాటల వలనే అప్పు పుట్టడం లేదని మంత్రి తుమ్మల గుర్తుంచుకోవాలి. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డంగా ఉంటారు. కాంగ్రెస్ హయాంలోనే అనుమతిలిచ్చి.. ఇప్పుడు కూల్చుతున్నారని డిప్యూటీ సీఎంకు తెలియదా?. మోదీని చూస్తే.. రేవంత్ రెడ్డికి హడల్. సంక్షేమ పథకాలకు లేని నిధులు హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు డబ్బులు ఎక్కడివి?' అంటూ ప్రశ్నించారు.

ఉగ్రవాదంపై పాకిస్థాన్‌కు జైశంకర్ చురకలు

సహకారం వృద్ధి చెందే అవకాశం ఉండదని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. అలాగే ఇరు దేశాల మధ్య సహకారానికి పరస్పర గౌరవం, సార్వభౌమ సమానత్వం ప్రాతిపదికగా ఉండాలని తెలిపారు. అందుకు నమ్మకం చాలా ముఖ్యమని అన్నారు. అందరూ కలిసి ఐక్యంగా ముందుకు సాగితేనే ఎస్‌సీఓ సభ్య దేశాలకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి జైశంకర్ చెప్పారు.

గిరిజనేతర రైతులందరికీ రుణమాఫీ చేయాలి.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం.

మ్యానువల్ పానీలతో లోన్ తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింప చేయాలి

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో గిరిజనేతర రైతులకు రైతు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు వినతి పత్రం అందజేసిన బయ్యారం సొసైటీ పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి గతంలో ఏజెన్సీ ప్రాంతంలో మాన్యువల్ పానీలతో రుణాలు పొందిన గిరిజన గిరిజనేతర రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అలాగే ఈ ప్రాంతంలో ఉండబడే రైతులకు పట్టాలు లేక రెన్యూవల్ చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని మరియు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. దానిపై వారు సానుకూలంగా స్పందించి వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను మరియు ఇతర కారుణలతో రుణమాఫీ కానీ రైతుల డేటాను తమకు సమర్పించాలని కోరారు. రుణమాఫీ కి సంబంధించి మొదటి ప్రాధాన్యత సంఘాలకే ఇస్తామని దాంతో సంఘాల బలోపేతం అవ్వడానికి అవకాశం ఉంటుందని హామీ ఇచ్చారు. బయ్యారం సంఘా పరిధిలో భూమి ఉండి పట్టాలు లేని రైతులు దాదాపు 700 నుండి 1000 మంది రైతులు రుణాలు పొందారు. వీరికి పట్టా పాస్ పుస్తకాలు లేవు కాబట్టి వీరందరి డేటాను సేకరించడానికి స్థానిక రైతులు సహకరించాలని సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉండే సొసైటీ చైర్మన్లు సీఈఓ లకు ముక్యంగా మీ యొక్క సంఘంలో మాన్యువల్ పానీలతో రుణాలు పొంది పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను తయారు చేసుకొని రెడీగా ఉండాలని కోరారు. అలాగే ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ డిసిసిబి డైరెక్టర్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్ కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం కొమ్మనపెల్లి సొసైటీ చైర్మన్ ధనియాల హనుమంతరావు రఘునాథపల్లి సొసైటీ చైర్మన్ రఘురామ్ వెంకటాపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు ఉన్నారు.

నిరుద్యోగులతో పాటు ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి చేస్తా డాక్టర్- బి.ఎన్.రావు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 16:

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే నాలుగు నియోజకవర్గాల్లోని నిరుద్యోగులతో పాటు ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి చేస్తానని డాక్టర్ బి.ఎన్.రావు అన్నారు.బుధవారం హుజరాబాద్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు వరాలజల్లు లు కురిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత వాటిని విస్మరిచ్చిందన్నారు. తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇప్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని అన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఏర్పడే సమస్యలపై పోరాడుతానన్నారు. తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు బీఆర్ఎస్ టికెట్ కూడా తనకే కేటాయిస్తారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో వైద్యులు డాక్టర్ రామలింగారెడ్డి,తొగరు విద్యాసాగర్,రిటైర్ ఉద్యోగుల సంఘం నాయకులు చందుపట్ల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపల్ కరీం గూడా నుండి ఘట్కేసర్ వెళ్లే దారిలో కృష్ణ వాటర్ ట్యాంకు నుండి ఓర్పులై నీరు వృధాగా రోడ్డు మీద వెళు న్నందున రోడ్డు గుంతల మయమై ప్రయాణికులకు చాలా ఇబ్బంది పడుచున్నారు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు ఓవర్ ఫులలై రోజుకు లక్షల లీటర్లు వృధాగా పోవుచున్నవి అట్టి నీళ్లు రోడ్డు పైకి రాకుండా అధికారులు చూడగలరని ప్రయాణికులు కోరుకుంటున్నారు వెంటనే అధికారులు స్పందించి రోడ్డుపైకి ఆ నీళ్లు రాకుండా రోడ్డును మరమ్మత్తులు చేయించగలరని ప్రయాణికులు కోరుకుంటున్నారు

వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్16

వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ గారి పుట్టినరోజు సందర్భంగా చౌడాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో చౌడాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని సుధాకర్ రెడ్డి, ఉమ్మడి మండలలా మాజీ జడ్పీటీసీ కాట్రావత్ రాందాస్ నాయక్, మక్తవెంకటాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తనయుడు చిలకల శంకర్,మక్తవెంకటాపూర్ తండా మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రమేష్ నాయక్, విస్లావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి -బలాస్టి రమేష్ టి పి టి ఎఫ్ ఉపాధ్యక్షులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16 మహాబూబబాద్ జిల్లా పరిధిలో డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన టీచర్లు పాఠశాల విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎంఈఓ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్ చేయడానికి వచ్చిన ఉపాధ్యాయులకు టీపిటిఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో వారికి కావలసిన సహకారం అందించారు. అనంతరం మండలంలోని గర్ల్స్ ప్రైమరీ స్కూల్, యుపిఎస్ మోడల్, పీస్ నందమూరి నగర్, హరిజన కాలనీ తదితర పాఠశాలలో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. సందర్భంగా మోడల్ స్కూల్ మహబూబాబాద్ లో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి 2024 లో డీఎస్సీలో ద్వారా నియామకమై పవిత్రమైన వృత్తిలోకి అడుగుపెడుతున్న నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, విద్యారంగా పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మొబైల్ మండల ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా కౌన్సిలర్ రాచకొండ ఉపేందర్ గుగులోత్ సరిరాం, రఫిక్, భూక్య ప్రకాష్, బి మంగీలాల్, పి ధనుంజయ నాయుడు, గునిగంటి శీను, దబ్బ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ తల్వార్ టివి యూట్యూబ్ ఛానల్ పై సుమోటోగా కేసు నమోదు చేయాలి

మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మున్నూరుకాపులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్నూరుకాపుల అస్థిత్వంపై తీన్మార్ తల్వార్ టివి అనే పేరుతో ఉన్న యూట్యూబ్ ఛానల్ లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి పరుష పదజాలంతో, మనోభావాలు దెబ్బతినేలా వాఖ్యలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మున్నూరుకాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మున్నూరుకాపులు వలసవాదులని, మోసగాళ్లని దూషిస్తూ యూట్యూబ్ లో అప్ లోడ్ చేసిన వీడియో ద్వారా మాట్లాడిన నిర్వాహకునిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్నూరుకాపుల ఐకమత్యాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. జనాభా దామాష పద్ధతిలో తమ రిజర్వేషన్లను సాధించే దిశలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేసే వారికి మేమంతా ఏకమై తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందని అన్నారు. బిసిలపై ఎన్ని కుట్రలు చేసినా రాబోయే బిసి రాజ్యాన్ని ఎవరూ ఆపలేరని తెలిపారు. ఇట్టి సంఘటన వెనుక ఎవరున్నా వారిని వదిలే ప్రసక్తే లేదని, వారిని కఠినంగా శిక్షించకుంటే బిసిలంతా ఒకే గొంతుకై నినదిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి కేదాసు సుధాకర్, మండల కార్యదర్శి రావిశెట్టి చంద్రశేఖర్ ,జిల్లా నాయకులు మార్నెనేని కిరణ్ కుమార్, మాందాటి శ్రీనివాస్, ఆవుల సతీష్, రామరాజు ఉపేందర్, చాపల వెంకన్న ,రామరాజు ప్రవీణ్ ,పిట్టల శ్రీధర్ ,గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ ర్యాలీ విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16 గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత,యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ దోహదపడుతుంది మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యూ, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్,కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి యొక్క సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, గోకుల్, రతన్ కుమార్ బోస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్, జిల్లా అధికారులు కలెక్టరేట్లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు,

ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదే.

బిబిపి ఆర్ టీ యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్,పసుల శంకర్ నేత..

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 16) హుజురాబాద్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా బుధవారం డీఎస్సీ 2024 లో ఎంపిక కాబడి వివిధ పాఠశాలల్లో జైనింగ్ కాబోతున్న నూతన ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా శాఖ స్వాగతాభినందనలు తెలియ చేశారు.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్ నేత మాట్లాడుతూ...జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని ఎంతో కష్టపడి ఈ ఉపాధ్యాయ వృత్తి లోకి వచ్చిన మనం భావి సమాజ నిర్మాణానికి అవసరమయ్యే ఉత్తమమైన మానవ వనరులను తయారు చేసే బాధ్యత మనపై ఉందన్నారు.ప్రతి ఉపాధ్యాయుడికి ప్రతి ఉపాధ్యాయురాలు కి అండగా పి.ఆర్.టి.యు తెలంగాణ నిలుస్తుందని,హక్కుల కోసం పోరాటం చేస్తూనే విద్య అభివృద్ధికి మన సంఘం పాటుపడుతుందని వారికి తెలియజేస్తూ స్వాగతాభినందనలు తెలియజేశారు. మండల విద్యాధికారి శంకరయ్య చేతుల మీదుగా నూతనంగా ఎంపిక కాబడ్డ ఉపాధ్యాయులకు ప్రాన్ గుర్తింపు నెంబర్ సంబంధిత పత్రాలను అందజేశారు.దేశ భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని అలాంటి సన్నితమైన వృత్తిని చేపట్టిన నూతన ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధికి తోడ్పడాలని విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.టిఆర్టియు తెలంగాణ జిల్లా ఉపాధ్యక్షులు బండారి కుమార స్వామి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అంజుమ్ సిద్ధిక,గెజిటెడ్ హెచ్ఎం ప్రకాష్ బాబు, తిరుపతి రెడ్డి నూతన ఉపాధ్యాయులు రజిత,ప్రియాంక,నస్రిన్,అంజలి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

స్వలాభం కోసం కాంట్రాక్టర్ నీ మార్చారు

పనులలో నాణ్యతను మరిచారు మాజీ ఎంపీపీ జల్లిపల్లి

జనసముద్రం న్యూస్ అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలో నిన్న కురిసిన వర్షానికి సెంట్రల్ లైటింగ్ కొరకు నిర్మిస్తున్న డ్రైనేజీ 20 మిట్లర్ల మేర కూలిపోయింది. అట్టి డ్రైనేజీ నీ పరిశీలించిన అశ్వారావుపేట మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట లో సెంట్రల్ లైటింగ్ పనుల కొరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ.నాగేశ్వరరావు తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చొరవతో అశ్వారావుపేట కు సెంట్రల్ లైటింగ్ నిమిత్తం 23 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఈ పనులను మాజీ ఎమ్మెల్యే మెచ్చ.నాగేశ్వర రావు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించటం జరిగింది.కానీ ప్రభుత్వం మారక కొందరి నాయకుల స్వలాభం కోసం గత ప్రభుత్వం లో వేసిన టెండర్లను మార్చేసి కమిషన్ల కోసం కాంట్రాక్టర్ ను మార్చేసి,పనులను నాణ్యత లేకుండా చేస్తున్న పట్టించుకునే నాథుడే లేడు.దానికి నిదర్శనమే డ్రైనేజీ పోసిన వరం రోజులకే నిన్న అశ్వారావుపేట లో కురిసిన చిన్నపాటి వర్షానికే సుమారు 20 మీటర్ల మేర డ్రైనేజీ గోడ కూలిపోవడం పై మండల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.అలాగే నిన్న కూలిన డ్రినేజి ని గోడ శికిలాలను తొలగించటంమే కాకుండ కొత్తగా డ్రైనేజీ పోయడం కూడా జరిగింది. అలాగే డ్రైనేజీలో ఎక్కడ కూడ కనీసం ఒక్క ఐరన్ రాడ్డు ఉపయోగించలేదు,అలాగే నాసిరకం ఇసుక,నాసిరకం సిమెంట్ వాడడం వల్లనే ఇలా జరిగిందని,ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను మానుకొని దగ్గరుండి పనులలో నాణ్యత లోపాలను సరిచేసి పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.అలాగే ఇప్పటి వరకు జరిగిన పనులలో ఏఇ,డిఇ స్థాయిలో ఉన్న అధికారులు దగ్గరా ఉండి చెపించాల్సిన పనులను గ్యాంగ్ మెన్ లు దగ్గరా ఉండి పరిశీలిస్తున్నారని,అందుకే కాంట్రాక్టరు ఇష్టా రాజ్యంగా వ్యవహరించడం వల్లనే ఇలా జరుగుతుందని వారు అన్నారు.అలాగే ప్రస్తుత శాసన సభ్యులు కూడ ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి అశ్వారావుపేట ను అందంగా తీర్చిదిద్దుతారని వారు భావిస్తున్నట్టు చెప్పారు.అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు అడ్డు రాదని ప్రజలకు మంచి చేస్తే మద్దతు ఇస్తుందని,అలాగే పనులలో అలసత్వం వహిస్తే సహించేది ఉండదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల నాయకులు యుఎస్ ప్రకాష్ రావు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యావరపు.సంపూర్ణ పెరయిగూడెం పార్టీ ప్రెసిడెంట్ చిప్పనపల్లి .బజా రయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ను కలిసిన నవాబ్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని నవాబ్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నవబ్ పేట గ్రామ అభివృద్ధి కోసం ఎలక్షన్ ప్రచార ర్యాలీలో నవాబుపేట నుండి పొట్లపల్లి రోడ్డు కోసం గతంలో గ్రామ పక్షాన తెలియపరచడం జరిగింది అని, రాజరాజేశ్వరి దర్శనం సులభతరం చేయగలరని విన్నపించుకోవడం జరిగింది. నవాబ్ పేట గ్రామంలో తక్కల్ల గుంట కలదు కుంటను బతుకమ్మ కుంట గా చేయుటకు నిధులు మంజూరు మరియు లైటింగ్ ఏర్పాటు చేయించగలరని మనవి చేయడం జరిగింది, ఇట్టి కుంటను అనుకొని పెద్దమ్మ గుడి మహంకాళి అమ్మవారి ఆలయం ఉన్నది ఇట్టి చెరువును అభివృద్ధి చేయగలరని, సుందరగిరి రోడ్డులో గల ఎల్లమ్మ గుడి వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాట్లు చేయించాలని, మల్లికార్జున స్వామి గుడి వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ ఏర్పాట్లు చేయగలరని విన్నపించుకోవడం జరిగింది.. మంత్రిగారు సానుకూలంగా స్పందించారని శ్రీనివాసరెడ్డి తెలిపారు

డివిజన్ ఇంజనీరింగ్ సంఘం నూతన అధ్యక్షులు ఘనంగా సన్మానం

జన సముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి డివిజన్ టీజీఎస్పీడీసీఎల్ (ఆపరేషన్) డివిజనల్ ఇంజనీర్ శ్రీ. సంఘం వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. దానికి టీజీ ఎస్పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ,సభ్యులు భువనగిరి డివిజన్ కాంట్రాక్టర్లు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. గతంలో ఈ జిల్లాలో ఈ డివిజన్లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బోనగిరి గా విధులు నిర్వహించినటువంటి అనుభవం ఉన్న వ్యక్తి కావున వారికి ఘనంగా స్వాగతం పలకడం ఈ కార్యక్రమంలో టిజిఎస్పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పారునంది భాస్కర్ మరియు పెరుమాండ్ల స్వామి, శ్రీకాంత్, ఉమేష్ గుప్తా, గుండాల నరసింహ, గుండు శీను, బీబీనగర్ మల్లేష్, బొమ్మల రామారం గోపాల్, పటేల్ గూడెం,రమేష్, ఐలయ్య, ఆత్మకూరు రాజు , రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిత్ల తండా గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

మానుకోట జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

మానుకోట జిల్లా ఈదులపూసంపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ సిత్ల తండా నందు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించిన శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు. ముఖ్యఅతిథిగా సిత్ల తండా గ్రామపంచాయతీ కిషన్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర మౌనిక, పంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్, గోర్ సేన నాయకులు నవీన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ఈ కంటి వైద్య శిబిరాన్ని విజయ వంతం చేశారు. శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంట్రీ హాస్పిటల్ డి ఓ ఏ సహాయ వైద్యులు ఆంగోత్ అఖిల్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలు నాయక్, పిఆర్ఓ మోహన్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి కిరణ్ నూతన సెల్ వరల్డ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16 మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు బస్టాండ్ ఎదురుగ ఉన్నటువంటి నూతన సాయికిరణ్ సెల్ వరల్డ్ షాప్ ను ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరం యొక్క షాప్ యజమాని ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా మణులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మగ్గం వర్క్ తో స్వయం ఉపాధికి బాటలు

మల్కాపూర్ లో మగ్గం వర్క్ శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవం..

శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపు..

కరీంనగర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16: మహిళలు మగ్గం వర్క్ నేర్చుకొని స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని బై రైడ్ డైరెక్టర్ నాగరాజు కుమార్ తెలిపారు.బుధవారం కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామంలో బై రాడ్ వారి ఆర్థిక సహకారంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమాన్ని బైరైడ్ డైరెక్టర్ నాగరాజు కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరైడ్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు మగ్గం వర్క్ ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని,ఈ శిక్షణ కార్యక్రమాము 40రోజులపాటు కొనసాగుతుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉచిత రా మెటీరియల్ తోపాటు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను అందజేయడంతో పాటు వారికి ఉపాధికి అవకాశమార్గాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కరీంనగర్ ఎల్డిఎం ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని,వారికి కావలసిన ఉపాధి అవకాశాలను ఏర్పరుచుకోవాలని,శిక్షణ అనంతరం మా యొక్క బ్యాంకుల ద్వారా మగ్గం వర్క్ షాప్ ఏర్పాటు చేసే మహిళలకు జె ఎల్ జి గ్రూపుల ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మహిళా సంఘాలకు ఎక్కువ మొత్తంలో ఎలాంటి పూచికత్తులు లేకుండా బ్యాంకులో రుణాలను శ్రీ శక్తి కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ కృష్ణ మా బ్యాంకు ద్వారా మగ్గం వర్క్ నేర్చుకున్న వారికి లోన్స్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జన వికాస కోఆర్డినేటర్ రాజు జనవికాస ట్రైలర్ మనీషా,మగ్గం వర్క్ బైరైడ్ ట్రైనర్ సూర్య కుమారి,60మంది మహిళా సంఘాల సభ్యులు,సిఏలు వివోఏ జ్యోతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ నియోజకవర్గం లో ఇందిరమ్మ కమిటీలపై గందరగోళం?

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ హుజరాబాద్ నియోజకవర్గం లో ఇందిరమ్మ కమిటీలపై గందరగోళం?రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీలపై తేదీ 11 10 2024 రోజున ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, గ్రామాలు మరియు మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ కమిటీలు చేయాలని జీవో ఎంఎస్ నెంబర్ 33 తేదీ 11 10 2024 రోజున జీవో జారీ చేశారు. ఇందులో గ్రామపంచాయతీ లెవల్లో సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా పంచాయతీ సెక్రెటరీ కన్వీనర్ గా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సంబంధించిన ఇద్దరు మహిళలను సభ్యులుగా మరియు గ్రామంలో అభివృద్ధి పై అవగాహన ఉన్న ముగ్గురు అందులో ఒకరు ఓపెన్ కేటగిరి నుండి మరొకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి తీసుకొని కమిటీ వేయాలి మున్సిపాలిటీలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్ గా వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా ఇద్దరు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు మరియు వార్డ్ అభివృద్ధి కోరుకునే ముగ్గురు ఒకరు జనరల్ కేటగిరి నుండి ఒకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి ఎన్నుకోవాలి. గ్రామపంచాయతీలు అయితే గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులు అందరి సమక్షంలో ఇలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఎన్నుకోవాలి మున్సిపాలిటీలో అయితే మున్సిపల్ వార్డు సమావేశం ఏర్పాటు చేసి పైన తెలిపిన కమిటీని ఎన్నుకోవాలి,కానీ హుజురాబాద్ నియోజకవర్గం లో అందుకు భిన్నంగా రాజకీయాలు నడుస్తున్నాయి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజరాబాద్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి టిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామానికి ఐదుగురు చొప్పున లిస్టు తీసుకుని కలెక్టర్ గారికి అందజేశారు. అలాగే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి గ్రామానికి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలు సెలెక్ట్ చేసి కలెక్టర్ గారికి పంపారు అంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు మాత్రమే కమిటీలలో ఉండాలని పేద ప్రజల ఇచ్చే ఇందిరమ్మ కమిటీలో పారదర్శకంగా నిర్వహించాల్సి ఉండగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా కమిటీలు వేసి కలెక్టర్ కి పంపించడం భారతీయ జనతా పార్టీ పేర్కొంటుంది కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేస్తే గ్రామాలలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అంది నిజమైన పేదలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పేర్కొంటుంది కానీ టిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలతో కమిటీలు వేస్తే గ్రామాలలో చిల్లర రాజకీయాలు మొదలవుతాయని కాబట్టి కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పారదర్శకంగా వార్డు సర్వసభ్య సమావేశం మరియు గ్రామ పంచాయతీలలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ గారిని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేకపోతే దీనిపై భారతీయ జనతా పార్టీ ఉద్యమం చేస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నం..ఈ విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు రాముల కుమార్ ,బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్, రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకురాలు లక్ష్మి, నారాయణ రెడ్డి కొండల్ రెడ్డి, ఉప్పు మహేష్, కొంకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

హుస్నాబాద్ ఎస్సై మహేష్...షీటీమ్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్16:

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,సైబర్ నేరాల గురించి,గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ ఎస్ఐ మహేష్,హుస్నాబాద్ షీటీమ్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్ మహేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని,షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి,సైబర్ నేరాల గురించి,ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి,ఇవి టీజింగ్,గుడ్ టచ్,బాడ్ టచ్ తదితర అంశాల గురించి,సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి,సైబర్ సెక్యూరిటీ,మైనర్ డ్రైవింగ్,డయల్ 100 ప్రాముఖ్యత,సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి,సెల్ఫ్ కాన్ఫిడెన్స్,సెల్ఫ్ డిఫెన్స్,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి,సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి.గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి.భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి.మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు.విద్యార్థులు యొక్క గోల్ గురించి అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్,మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు.మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి,అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య,హెడ్ కానిస్టేబుల్,మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి,కానిస్టేబుళ్లు కృష్ణ,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపించండి పది తరాలు గుర్తుండిపోయేలా అభివృద్ధి చేస్తా

– లస్మక్కపల్లి గ్రామ యువ నేత ప్రశాంత్ సొంత మేనిఫెస్టో రిలీజ్

– స్థానిక' ఎన్నికలకు నోటిఫికేషన్ రాకమునుపే బరిలో సర్పంచ్ అభ్యర్థిగా మద్దుల

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

వీణవంక:రాష్ట్రంలో 'స్థానిక' ఎన్నికలకు సర్కారు కసరత్తు చేస్తోంది. దీంతో ఆశావహులు ఎలక్షన్స్ బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ రిలీజ్ చేయలేదు. కానీ, త్వరలో విడుదల చేయబోతున్నదనే అంచనాతో ఆశావహులు ముందే బరిలో నిలిచి గెలిచే ప్రయత్నాలు చేస్తున్నారు. పవర్‌లోకి వస్తే తామేం చేస్తామో ముందే చెప్పేస్తున్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన యువనేత ప్రశాంత్ పటేల్ మద్దుల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. తనను ఒకసారి ఆశీర్వదిస్తే..పది తరాలు గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఆడపిల్ల పెండ్లి భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఆడబిడ్డ పెండ్లికి కానుకగా రూ.2,016, గ్రామ ప్రజలందరికీ ఉచిత తాగునీరు, నిరుద్యోగ ఆడపడుచులకు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించుట, గ్రామంలో డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, వీధిలైట్ల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి నెలా హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఏటా వినాయక మండపాల్లో అన్నప్రసాదం సొంత ఖర్చుతో ఏర్పాటు, మహిళా సంఘాల భవనాల ఏర్పాటుకు కృషి, అర్హులైన వారికి పింఛన్ వచ్చేలా కృషి, మూతపడిన స్కూల్ రీ ఓపెనింగ్, గ్రామస్తులెవరైనా చనిపోతే అంతిమ సంస్కారాల కోసం రూ.2 వేల ఆర్థిక సాయం వంటి హామీలతో ఎన్నికల మేనిఫెస్టోను ప్రశాంత్ పటేల్ విడుదల చేశారు. లస్మక్కపల్లి గ్రామంలో ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాలను ప్రశాంత్ చేపట్టారు. గ్రామానికి వచ్చే దారిలో అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపుతో పాటు రోడ్డు మార్గంలో సొంత నిధులతో మొరం పోయించడం, సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు వంటివి చేసిన మద్దుల ప్రశాంత్ పటేల్.. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే, కనీసంగా నోటిఫికేషన్ రాకముందే యువనేత ప్రశాంత్ పటేల్ సొంత మేనిఫెస్టో విడుదల చేయడం గ్రామంతో పాటు మండల, నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఎన్నికలకు సంసిద్ధమవుతున్న క్రమంలో అందరికంటే ముందు వరుసలో నిలిచేందుకు యువలీడర్ ప్రశాంత్ ఇలా చేసి ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఐఏఎస్ ల పిటిషన్‌ను డిస్మిస్ చేసిన హైకోర్టు!

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 16) హుజురాబాద్. తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్లకు ఊరట దక్కలేదు.ఐఏఎస్లు వేసిన పిటిషన్ ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.ఈ మేరకు క్యాట్ ఆదేశాలను సమర్థించింది. 15 రోజులపాటు ఊరట కల్పించాలన్న ఐఏఎస్ ల విజ్ఞప్తిని కూడా హైకోర్టు తోసిపుచ్చింది. ఇలాంటి వ్యవహారాల్లో ప్రతిసారి జోక్యం చేసుకుంటే సమస్యలు మరింత జటిలమవుతాయని తెలిపింది.

స్కాలర్ షిప్ ఫిజు రియంబర్స్మెంట్ పై ప్రభుత్వం స్పందించాలి

- తెలుగుదేశం పార్టీ మండల నాయకులు

దామరచర్ల మండలం.అక్టోబర్16.(జనసముద్రం న్యూస్): విద్యార్థుల ఫిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ లొ వున్న బకాయిలను విడుదల చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాడాలని తెలుగుదేశం మండల నాయకులు ఎస్కె జానీ,రూపావత్ మున్నా అన్నారు,మండల కేంద్రంలొ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రైవేట్ విద్యాసంస్థలకు మధ్య ఏర్పడిన రియంబర్స్మెంట్ సమస్య కారణంగా విద్యార్థులు నలిగిపోకుండా ప్రభుత్వం ఈ సమస్యను పరష్కరించాలని లేని పక్షంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాలను బలోపేతం చేసి విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

ఆసుపత్రులలో మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16 మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో ఆసుపత్రికి వచ్చిన వారి వివరాలు, స్కానింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటి పేరు, ఇంటి నే%శీ%, చిరునామా, మొబైల్ నెంబర్, ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫామ్ ఎఫ్ రికార్డులు సక్రమంగా ఉండాలని ప్రతి నెల 5 వ తేదీ లోపల జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంనకు ఖచ్చితంగా పంపించాలని ఆయన పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ చేయకూడదని, ఎంటిపి నియ మాలకు , వ్యతిరేకంగా అబార్షన్ లు చేయకూడదని అలాగే సాధారణ ప్రసవాల రేటు పెంచాలని ఆయన అన్నారు. ఆసుపత్రులలో పిల్లల మరణాలు, మాతృ మరణాలు సంభవించినట్లైతే వివరాలను కార్యాలయంలో అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి సాదారణ ప్రసవం గూర్చి ముందు నుండే సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ తనిఖీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కే వి రాజు పాల్గొన్నారు

అనారోగ్యంతో మరణించిన రాచకొండ పోలీస్ కంట్రోల్ రూం ఏఎస్ఐ కుటుంబానికి భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కులను అందించిన కమిషనర్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 16:

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ కంట్రోల్ రూంలో ఏఎస్ఐగా పనిచేస్తూ 2024 ఏప్రిల్ నెలలో అనారోగ్యంతో మరణించిన కె.వెంకట రమణా రెడ్డి కుటుంబ సభ్యులకు బుధవారం నేరేడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ జి.సుధీర్ బాబు ఐపీఎస్ 7,80,040/- (ఏడు లక్షల ఎనభై వేల నలభై రూపాయల) భద్రత చెక్కులను అందజేయడం జరిగింది. భార్య విజితకు ఐదులక్షల ఎనభై వేల నలభై రూపాయలు, కూతురు అనన్యకు రెండు లక్షలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వారి కుటుంబసభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి సంక్షేమం తమ బాధ్యత అని, ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘం కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ సంఘం కులస్తుల కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్స్ మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది గౌడ కార్మికులు తాటి చెట్టు ఎక్కే క్రమంలో వారి యొక్క ప్రాణాలను కోల్పోతున్నారని అదేవిధంగా కుటుంబానికి భారంగా మారుతున్న వేల నో ప్రభుత్వాలకు విన్నవించుకున్న పట్టించుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గౌడ కార్మికులకు 13,000 వేల రూపాయల విలుగల కిట్స్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గీత కార్మికులకు అప్పన్న హస్తంగా వారి యొక్క రక్షనే అధ్యయంగా గౌడ సంఘం కల్లుగీత కార్మికులకు 104 మందికి ఈ యొక్క సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేయడం అనేది చాలా ఆనందయ్యకరమని హర్షనీయకరమని ప్రశంసించారు అదేవిధంగా కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కేటప్పుడు పలు జాగ్రత్తలను వహించాలని అలాగే వారి యొక్క రక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి బృహత్తరమైన కార్యక్రమానికి నాంది పలికినందుకు చాలా రాష్ట్ర కల్లుగీత కార్మికులు గౌడ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు, అదేవిధంగా గీత కార్మిక లబ్ధిదారులు మాట్లాడుతూ మకు ఉపయోగపడే

విధంగా ఏనాడు ఏ ప్రభుత్వం చేయనిదే కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం చాలా హర్షణీయ కమన్నారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలుస్తామని గౌడ్ అన్నలు సంతో షాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు మాజీ జడ్పీటీసీలు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వివిధ మండలాల అధ్యక్షులు లబ్ధిదారులు గౌడ సంఘ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం వార్డు లో స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16 మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం ఐదవ వార్డులో వైకుంఠధామ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి వారి సోదరులు లిమురళీధర్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు అనంతరంలో జేన్నారెడ్డి జనార్దన్ రెడ్డి కుమారులైనటువంటి మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అలాగే వారి యొక్క సోదరులు మురళీధర్ రెడ్డి దాదాపు ఎకరం 30 గుంటల భూమిని అంటే దాని యొక్క విలువ కోటి 45 లక్షల విలువ గల భూమిని అనంతరం యొక్క వార్డు ప్రజలకు వైకుంఠధామం కింద చాలా అభినందనీయకరమని వారి యొక్క భూమిని ఇవ్వడంతో పాటు 18 లక్షల రూపాయల వ్యాయామంతో వైకుంఠధామాన్ని నిర్మించారు, యొక్క ఐదవ వార్డు అనంతరం ప్రజలు ఒకే మాట ఒకే బాటగ నడిచి రానున్న రోజుల్లో ఈ యొక్క మున్సిపాలిటీ పరిధిలోని అనంతరాన్ని మోడల్గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటామన్నారు ఈ వైకుంఠధామని గాను స్థల దాతలు శ్రీ జేన్నారెడ్డి జనార్దన్ రెడ్డి కుమారులైనటువంటి శ్రీ జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, అలాగే మురళీధర్ రెడ్డి ఒక్క కోటి 45 లక్షల విలువ చేసే ఎకరం 30 గుంటల భూమిని యొక్క వైకుంఠధామానికి ఇచ్చినందుకుగాను

ఆ యొక్క వార్డు ప్రజలు వారి యొక్క కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అలాగే పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఏఈ లు డి ఈ లు అలాగే స్థానిక కౌన్సిలర్ మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యూత్ నాయకులు ముఖ్యులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

నిరుపేద కుటుంబానికి 2000 ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు పర్షిక రాజు.

జన సముద్రం న్యూస్ 16 అక్టోబర్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కాచినపల్లి గ్రామపంచాయతీ మధ్య గుంపు గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద కుటుం బమైన చింత రాణిఅమ్మ గారైన అత్తగారు చింత పాపమ్మ గారు స్వర్గస్తులైనారని తెలుసుకొని వారి కుటుంబ దీనస్థితిని మరియు వారి కుటుంబము అత్యంత నిరుపేద కుటుంబమని తెలుసుకొని చెల్లించిపోయి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని దృఢసంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు చింత పాపమ్మ గారి ఈ యొక్క కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది చెప్పారు గురువారం రోజున చింత పాపమ్మ గారి దశదిన కర్మలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు 2000 రూపాయలు వితరనగా ఆర్థిక సహాయం అందజేసినారు ఈ కార్యక్రమంలో బచ్చల ఎర్రయ్య, అల్లెం సాంబశివరావు ,బచ్చల ఎర్రయ్య, తాటి లక్ష్మీ నారాయణ, అల్లెం కృష్ణ, అల్లెం కృష్ణ, సురబాక సంతోష్, తాటి గణేష్, , గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

వద్దుల సురేందర్ రెడ్డి తల్లి జయమ్మ దశదిన కర్మలకు హాజరైన కురవి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు

జన సముద్రం (డోర్నకల్ డివిజన్)మహబూబాబాద్ పట్టణంలో కురవి గ్రామానికి చెందిన వద్దుల సురేందర్ రెడ్డి తల్లి జయమ్మ దశదిన కర్మలకు హాజరైన కురవి మండలం ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిర మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కురవి మాజీ సర్పంచ్ తుకారం నాయక్, కురవి మండల సీనియర్ నాయకులు దైద భద్రయ్య, బాదే వీరభద్రం, దైద రవీందర్,రాముల వెంకన్న,కురవి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు వర్ని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జక్కా నాగభూషణం చిత్రపటానికి నివాళులు అర్పించిన, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16:- మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో మంగళవారం సాయంత్రం కామ్రేడ్ జక్కా నాగభూషణం ప్రథమ వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, రావి శివరామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు నివాళులు అర్పించినరు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి తమ్మారపు బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, చింతకాని సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, ముష్టికుంట్ల పిఎసిఎస్ చైర్మన్ బోయినపల్లి వెంకటేశ్వర్లు సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, తోటపల్లి ఆనందరావు, వల్లబోయిన వీరభద్రం, మరీదు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు తీగల వెంకటేశ్వర్లు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వేంకటేశ్వర్లు, సిపిఐ గ్రామ నాయకులు బోయినపల్లి బసవయ్య, కొంగర భాస్కరరావు, సిపిఎం నాయకులు బూర్గుల అప్పాచారి, తీగల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితురులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గుమ్లాపూర్ గ్రామస్తులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంనకు చెందిన శివరాత్రి తిరుపతి మరియు కూతుర్లకు గత వారంరోజుల క్రితం గుమ్లాపూర్ నుండి చొప్పదండికి బైక్ పై వెళు ్తండగా వారి బైకు కారు ఢీకొట్టడంతో ప్రమాదానికి గురి అయిన శివరాత్రి తిరుపతి మరియు వారి కూతుర్లకు తీవ్ర గాయాలు కావడంతో వారి యొక్క ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ఆసుపత్రి వైద్య ఖర్చులు భరించుకోలేని పరిస్థితిలో ఉన్నందున వారికి గ్రామస్తులందరూ ఏకమై వారి కుటుంబానికి అండగా ఉండి అందరు కలిసి వారి కుటుంబానికి మానవత దృక్పంతం రూ,110.000 (లక్ష పది వేల రూపాయలు) జమ చేసి గ్రామస్తుల ఆధ్వర్యంలో శివరాత్రి తిరుపతి భార్యకు అందజేసినారు భవిష్యత్తులో నిరుపేదలకు ఇలాంటి ఆర్థిక సాయం చేయాలని గ్రామ పెద్దలు కొనియాడారు నిరుపేద కుటుంబానికి అండగా ఉండి వారికి ఆర్థిక సాయం చేసిన వారందరికీ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపినారు. ఆర్థిక సాయంలో పాల్గొన్న వారిలో గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ మునిగల రాజేందర్ మండల లక్ష్మయ్య లింగాల నందు రాజమౌళి కోలపురి శ్రీనివాస్ కోట శ్రీనివాస్ ఉప్పు లక్ష్మయ్య అమనగంటి శంకరయ్య వెదిరే రాజయ్య దుంపల శ్రీనివాస్ కోలపురి కార్తీక్ చిర్ర మల్లేశం కర్ర సందీప్ కొత్తూరు సురేష్ కార్తీక్ శ్రీనివాస్ కర్ర కాంతం గద్దె శంకరయ్య తిరుమల్ వెంకటస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

తుల్జాపూర్ భవాని మాత దర్శనం కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం ప్రతినిధి:- కథనం 16 అక్టోబర్.

జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో న్యాల్కల్ మండలం మల్గి మాజీ గ్రామ సర్పంచ్ జట్టుకొండ మారుతి యాదవ్, మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ జిల్లా ప్రసిద్ధి గాంచిన తుల్జాపూర్ భవాని మాతను దర్శించుకోవడానికి, మల్గి గ్రామానికి చెందిన 40 మంది భక్తులతో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి, భక్తులు గ్రామ ప్రజలు పాదయాత్ర గా వెళ్తూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని పాదయాత్రగా వెళ్తున్నామని వారు అన్నారు.

నూకల నరేష్ రెడ్డి దశదినకర్మ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు మరియు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్.

జన సముద్రం (డోర్నకల్ డివిజన్) తెలంగాణ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి దశదినకర్మ మరియు సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు మరియు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మరియు పార్లమెంట్ సభ్యులు మరియు వివిధ నియోజవర్గ శాసనసభ్యులు, మరియు శాసనమండలి సభ్యులు, జిల్లా అధ్యక్షులు,జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు యువజన నాయకులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రనాయక్ ఉదయం నుండి అక్కడే ఉండి ఏర్పాట్లు అన్ని పరిశీలించి వచ్చిన ప్రజలందరినీ నాయకులను పేరుపేరునా పలకరించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దగ్గరుండి చూసుకోవడం జరిగింది.

అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి దోహదపడలి

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16:- ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో బోనకల్ మండలానికి నూతనంగా 16 మంది ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. 11 మంది ప్రాథమిక పాఠశాలలో, ఐదుగురు ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరారు. నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి నియామక పత్రాలను ఎంఈఓ దామాల పుల్లయ్య ఇచ్చి పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. ఎంఈఓ మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి దోహదపడదాలని సూచించారు. నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

రావినూతల చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి రూ.20వేల విరాళం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16 : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ. 20వేలను బుధవారం ఉదయం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాళ్లూరి వెంకటి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ధర్మారం మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 16 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధించిన అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండల కేంద్రంలో పర్యటించారు. ధర్మారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఏపిఎం కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రిన్నోవేషన్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఖిలా వనపర్తి లోని ప్రభుత్వ భూములను సర్వే చేసి శనివారం వరకు అందించాలని, అనంతరం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలోని కోర్టు కేసులు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు ఉండేలా చూడాలని లేనిపక్షంలో అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారంలోని ఏపీఎం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించడానికి గుర్తించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ధర్మారం మండల తహసిల్దార్ మొహమ్మద్ ఆరిఫ్, మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రమేష్, ఏపిఎం తులసీ మాత, ఏపిఓ రవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూసాల అనసూయ సంస్మరణ సభ

జనసముద్రం అక్టోబర్ 16 బ్యూరో చీఫ్ టిజి ఎపి

హైకోర్టు సీనియర్ న్యాయవాది పూసాల కృష్ణమాచారి మాతృమూర్తి శ్రీమతి అనసూయ సంస్మరణ సభ భద్రాచలంలో వారి నివాసంలో జరిగింది. భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వరరావు సంస్మరణ సభకు హాజరయ్యారు. అనసూయ సేవల నుస్మరించుకు న్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకటరావు ,బార్ అధ్యక్షులు కోట దేవదానం,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ మందులు పంపిణీ

వెల్దండ,అక్టోబర్,17(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని అజిలాపూర్,తిమ్మనోని పెల్లి,బుడ్డోని పెల్లి గ్రామాలలో పశువులకు బుధవారం గాలి కుంటు వ్యాధి నివారణ కొరకై టీకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలొ పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్,సిబ్బంది నరేష్ రెడ్డి,వెంకన్న,రియాజ్,నరసింహ,శ్రీను,తిరుపతయ్య,మొగులయ్య,బాలు, సాయి బాబా,విజయేందర్ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బోల్తా పడిన ఐచర్ వాహనం.

అగలి ప్రతినిధి , జన సముద్రం న్యూస్, అక్టోబర్ 16,అగలి మండల కేంద్రం నుండి శిర వైపు వెళ్లే రహదారి మధ్యలో హులెకెర ,%్రా% బ్యాడిగెర గ్రామాల మధ్య జాతీయ రహదారి మలుపు లో ఇప్పటివరకు చాలామంది వాహనాలు ప్రమాదానికి గురైనాయి ప్రాణ నష్టం కూడా చాలా జరిగింది అందుకు కారణం మలుపులు ఎక్కువ ఉండటం వలన తరచూ ఇలాంటివి జరుగుతుండడం సర్వసామాన్యమైంది అదేవిధంగా ఈరోజు ఉదయం పావగడ నుంచి శిర వైపు వెళ్లుతున్న ఎరువుల ఐచర్ వాహనం మలుపు రోడ్డు వద్ద బోల్తా పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణహాని జరగలేదని స్థానికులు తెలిపారు, అయితే కొన్నిసార్లు ప్రమాదాలు జరిగినప్పుడు స్థానికంగా ఉన్న 108 అంబులెన్స్ ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలానికి చేరుకోవడానికి జాప్యం కావడం వలన ఎంతో మంది క్షతగాత్రులకు తగిన వైద్య సేవలు అందటం లేదని స్థానికులు తెలిపారు, జాతీయ రహదారి అధికారులు చేసిన పొరపాట్లకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది,జాతీయ రహదారుల్లో వాహనాల వేగంగా తిరుగుతుంటాయి ఒక్కసారిగా మలుపు రోడ్డు లో వేగంగా వెళ్లుతూ వాహనాలు అదుపు చేయడానికి సాధ్యం కాకపోవడం తో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంతకుమునుపే అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒకరు ఇద్దరు మృత్యువాతపడిన విషయం తెలిసిందే. ప్రజా ప్రతినిధులు, మరియు పోలీస్ అధికారులు సంబందిత రోడ్డు అధికారులతో మాట్లాడి మలుపు రోడ్డు కు సంబందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉంది అని స్థానికులు వాపోతున్నారు,

మగ్గం వర్క్ తో స్వయం ఉపాధికి బాటలు

మల్కాపూర్ లో మగ్గం వర్క్ శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవం

శిక్షణను అన్సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపు

జనసముద్రం న్యూస్ (కరీంనగర్):మహిళలు మగ్గం వర్క్ నేర్చుకొని స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని బై రైడ్ డైరెక్టర్ నాగరాజు కుమార్ తెలిపారు.బుధవారం కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామంలో బై రాడ్ వారి ఆర్థిక సహకారంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమాన్ని బైరైడ్ డైరెక్టర్ నాగ రాజు కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరైడ్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు మగ్గం వర్క్ ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని,ఈ శిక్షణ కార్యక్రమాము 40రోజులపాటు కొనసాగుతుంద న్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉచిత రా మెటీరియల్ తోపాటు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను అందజేయడంతో పాటు వారికి ఉపాధికి అవకాశమార్గాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కరీంనగర్ ఎల్డిఎం ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని,వారికి కావలసిన ఉపాధి అవకాశాలను ఏర్పరుచుకోవాలని,శిక్షణ అనంతరం మా యొక్క బ్యాంకుల ద్వారా మగ్గం వర్క్ షాప్ ఏర్పాటు చేసే మహిళలకు జె ఎల్ జి గ్రూపుల ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మహిళా సంఘాలకు ఎక్కువ మొత్తంలో ఎలాంటి పూచికత్తులు లేకుండా బ్యాంకులో రుణాలను శ్రీ శక్తి కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .అలాగే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ కృష్ణ మా బ్యాంకు ద్వారా మగ్గం వర్క్ నేర్చుకున్న వారికి లోన్స్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జన వికాస కోఆర్డినేటర్ రాజు జనవికాస ట్రైలర్ మనీషా,మగ్గం వర్క్ బైరైడ్ ట్రైనర్ సూర్య కుమారి,60మంది మహిళా సంఘాల సభ్యులు,సిఏలు వివోఏ జ్యోతి, హరీష్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు

- పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలకు నూతన శోభ

- టీడీపీ యువ నాయకులు శ్రీ డాక్టర్ మండిపల్లి లక్ష్మిప్రసాద్ రెడ్డి

రామాపురం, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 16:-నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రామాపురం మండలం, రామాపురం రాచపల్లి,నల్ల గుట్టపల్లె, సరస్వతిపల్లి లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్ష్మి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు.ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుంది

- ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుని భక్తిభావం పెంపొందించుకోవాలి..
- నీలకంటారావుపేటలో జరిగిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజలలో శ్రీకాంత్ రెడ్డి...

రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబరు,16 ఆలయాలనిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

రామాపురం మండలం నీలకంఠరావు పేటనందు మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్టాపనపూజలలోభాగంగా బుధవారం శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమనికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతననుఅలవర్చుకునిభక్తిభావంపెంపొందించుకోవాలన్నారు.ఆంజనేయ స్వామి కృపతోవర్షాలు సంవృద్ధిగా కురిసిరైతులు,ప్రజలుసుభిక్షంగాఉండాలనిఆకాంక్షించారు. జగన్ హయాంలో ఆలయాల నిర్మాణాలకు పెద్దపీట వేశారని, నియోజక వర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరుకు కృషి చేశామన్నారు. రూ 33 లక్షల సి జి ఎఫ్ నిధులు మంజూరుకు శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయం...

నీలకంఠరావుపేట నందు ఆంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణానికి రూ 33 లక్షల సి జి ఎఫ్ నిధులు మంజూరుకు మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆ నిధులతోనే ఆలయ పునః నిర్మాణం పూర్తిచేసుకుని మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన పూజలు జరుగుచుండడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషిని గ్రామస్థులు అభినందిస్తూ దుస్సాలువలుతో సత్కరించారు.

ఏ నష్టం జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటాం...!! అంటున్న ఎన్డీఏ నాయకులు..!

చెట్ల క్రింద, కరెంట్ లైన్ వద్ద, విద్యుత్ స్తంభాలను తగలకుండా.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 16 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట పంచాయితీ... అనంతరాజుపేట ఎంపీటీసీ టు పరిధి లోని వెంగమ రాజు పోడు గ్రామంవద్ద, రైల్వే కోడూరు టు వై కోట పోవు దారిలో పెద్ద చింత చెట్టు వర్షానికి వరగడం జరిగినది. ఈ విషయాన్ని టిడిపి నాయకులు ముప్పాల రాజశేఖర్ రాజు, ముప్పాల శంకర్ రాజు, సంఘ రాజు దశరథ రాజు కు, గ్రామంలోని తెలుగుదేశం ఏజెంట్ మురళీధర్ రాజు... టిడిపి నాయకుడు సుబ్బరామరాజు తెలపడం జరిగినది. విషయం తెలిసిన వెంటనే అనంతరాజుపేట టు వీఆర్వో అయినటువంటి శీను కి ఫోను ద్వారా తెలియజేయడమైనది.. వీఆర్వో హటావుటీనా ఎమ్మార్వో కు తెలియజేసి జెసిపి ని పంపించడం జరిగినది... మిషను సహాయముతో రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టు తొలగించి క్లియర్ చేయడం జరిగినది. అంతేకాక వెంగమ రాజు పోడు గ్రామం పైన కొద్దిపాటి వర్షానికి రాములమ్మ కాలవ నీళ్లు ఆ గ్రామం పైన ఎన్నో సంవత్సరాలుగా వస్తూ ఉన్నా ముందున్న ప్రభుత్వం పట్టించుకోలేదు ఇప్పటికైనా ఎన్డీఏ గవర్నమెంట్ ఆ గ్రామానికి ఆ కాలువ తెగిన నీళ్లు రాకుండా చర్యలు చేపడతారని గ్రామ ప్రజలు కోరుకుంటూ తెలియజేశారు.. దయచేసి ఆ గ్రామాన్ని ఇటు ఎన్ డి ఏ నాయకులు సచివాలయం వీఆర్ఏ, మరియు వీఆర్వో, ఎమ్మార్వో, వారు ఆ గ్రామం మీద శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు..

గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.16.

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తూట్లు పొడిస్తే.... ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.

రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాము.

నాణ్యత లేని అన్నం..... కూరలు చూసి ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

రోజు ఇదే పరిస్థితనీ ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్న రోగులు..

ఫుడ్ కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.....

మరోసారి పునరావృత్తమైతే ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే.

ప్రతిరోజు రోగులకు అందించే ఆహారాన్ని..... హాస్పిటల్ వైద్యాధికారులు పర్యవేక్షించాలన్న ఎమ్మెల్యే.

హాస్పటల్ పరిసరాల్లో చెత్త పెరుగుపోవడంతో..... అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాము.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్

ప్రజల మంచి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది.

ప్రభుత్వ ఆకాంక్షలకు విరుద్ధంగా పనిచేస్తే ఉపేక్షించేది లేదు.

కొందరు అధికారులు తీరు మార్చుకోవాలి..... ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవద్దు.

ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తన సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుంది.

ఎమ్మెల్యే రాము నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, పంద్రాజు సాంబయ్య, సయ్యద్ జబీన్, హాస్పటల్ సూపరిండెంట్ ఇందిరా దేవి, హాస్పిటల్ వైద్య అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ పార్టీ ఆఫీసులో జరిగిన యూనిట్, బూత్ ఇంచార్జ్, క్లస్టర్ ల సమావేశం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 16,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్లపట్టణంలో బుధవారం నియోజవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ లు ,క్లస్టర్ ఇంచార్జ్ ల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగిందని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు.

నామినేటెడ్ పోస్టులు ప్రకటన..!! ఎవరెవరిని అదృష్టం వరిస్తుందో..!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 16 జనసముద్రం న్యూస్

నామినేటెడ్ పోస్ట్స్ ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి అప్పుడే నాలుగు నెలలు అయింది. అయితే అన్నీ పరిశీలించి మూడు పార్టీలకి చెందిన కొందరు నేతలకి కీలక పదవులు అప్పగించారు.ఇక ఇప్పుడు ఏపీలో నామినేటెడ్ పదవుల ప్రకటనకు రంగం సిద్ధమైంది. తుది కసరత్తు జరుగుతోంది. మూడు పార్టీలకు రాష్ట్ర స్థాయి పదవులను ఖరారు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఈ పదవులను ప్రకటించాల్సి ఉన్నా%%.మరోసారి వడపోత కోసం వాయిదా వేసారు. దసరాకు ముందే పదవులను ప్రకటించే లా చంద్రబాబు ఆలోచన చేసిన దాని కోసం కాస్త టైం తీసుకున్నారు. కూటమిలో ఉన్న మూడు పార్టీలకు చెందిన వారు అంతా పదవులు తమకు దక్కుతాయని బోలెడు ఆశలు పెట్టేసుకున్నారు.నామినేటెడ్ పోస్ట్స్ నిర్ణయం ఎలా ఉంటుందో..

అయితే నెమ్మదిగా ఒక పద్ధతి ప్రకారం పదవులు అప్లై చేయాలని టీడీపీ కూటమి నిర్ణయించింది. చంద్రబాబుకూటమిలోనిజనసేనబీజేపీల విషయంలో ఆయా పార్టీల అధినాయకత్వానికి ఎంపిక చేసే బాధ్యతను ఒదిలేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వారివివరాలు అన్నీ అధినాయకత్వం పరిశీలిస్తుందని ఆ మీదట అన్నీ చూసుకుని పదవులు పంపిణీ చేస్తుందని ఇది ఒక ప్రాసెస్ అని నారా లోకేష్ ఇటీవల మీడియాకి చెప్పారు. తొలి విడతలో ఇరవై కార్పోరేషన్ల చైర్మన్ పదవులు, పాలక వర్గాలను ఎంపిక చేశారు. ఇందులో పదిహేడు పదవులు టీడీపీ తీసుకుంటే రెండు జనసేనకు, ఒకటి బీజేపీకి ఇచ్చారు. ఇక ఇపుడు మరో ఇరవై కార్పోరేషన్ల పదవులు భర్తీ చేస్తారా లేక ఆ సంఖ్య ముప్పయికి చేరుకుంటుందా అన్నది చూడాల్సి ఉంది.నామినేటెడ్ ప్రకటన.. ఎవరెవరిని అదృష్టం వరిస్తుందో మరి..!

ఏపీలో ఉన్న కార్పోరేషన్ చైర్మన్ పదవుల్లో కనీసం సగం అయినా రెండవ విడతలో భర్తీ చేయాలని కూటమిలోని ఆశావహులు కోరుతున్నారు. ఈసారి ముప్పయి కార్పోరేషన్లు భర్తీ చేస్తే టీడీపీకి పాతిక దాకా దాకుతాయి. జనసేనకు మూడు బీజేపీకి రెండు దక్కే వీలు ఉంటుందని లెక్కలేస్తున్నారు. తొలివిడత భర్తీలో గోదావరి విశాఖ జిల్లాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ నెల 16న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఉంది. అది పూర్తి కాగానే నామినేటెడ్ పదవుల భర్తీ ప్రకటన ఉండొచ్చు అని అంటున్నారు. బీజేపీ హై కమాండ్ ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో టీడీపీ అధినాయకత్వానికి ఏ రకమైన సిఫార్సులు చేస్తుందో చూడాల్సి ఉంది. మొత్తానికి చూస్తే ఈ ఏడాది చివరి లోగా మొత్తం వంద కార్పోరేషన్లకు నియామకాలు చేపట్టడం ద్వారా క్యాడర్ లో జోష్ నింపాలని కూటమి పెద్దలు ఆలోచిస్తున్నట్టుగా తెలుస్తుంది.

దోచుకో...దాచుకో అనే విధంగా సాగిన వైసీపీ పాలన

- పారదర్శకమైన పాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం
- దొంగే దొంగ దొంగ అన్నట్లుగా వైసీపీ నేతల తీరు
- మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష

రాయచోటి జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 16 దోచుకో...దాచుకో...అనే విధంగా గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలన సాగిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకమైన పాలన ప్రజలకు అందిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు.బుధవారం అయన స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగించి ఇసుక మట్టి మద్యం గంజాయి మాఫియాలు నడిపి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే కాకుండా ప్రజలకు రక్షణ లేకుండా చేశారని ఆరోపించారు.నేడు అధికారం కోల్పోయి మతిభ్రమించిన వైసీపీ నేతలు ప్రజల్లో ఉనికిని చాటుకునేందుకు కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా వారి వైఖరి ఉందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన వైసీపీ ఫేక్ టీంలు ప్రజా రంజకమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిచంద్రబాబుపై బురద చల్లే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు.గడిచిన వైసిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక,మట్టిని అడ్డదారుల్లో తరలించి కోట్లు గడించిన వైసీపీ నేతలు నేడు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానంపై ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు.గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం దుకాణాలు తెరిచి కల్తీ మద్యాన్ని విపరీతంగా సరఫరా చేసి,వైసిపి బ్రాండ్లను మద్యం షాపుల్లో విక్రయించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం పాలసీ గురించి మాట్లాడే అర్హత వైసిపి నేతలకు లేదని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గడిచిన 4 నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా పింఛన్లు పెంచి ఇవ్వడం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోలో బస్సులను కొనుగోలు చేయడం రహదారులు మరమ్మతులకు చర్యలు చేపట్టడం గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభించడం పోలవరం ప్రాజెక్టుకు నిధులు తీసుకురావడం రాజధాని అమరావతికి వైభవం తీసుకురావడం ఇలా ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఓర్వలేని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు వైసీపీ నేతలు ఎన్నికల హామీలు ఏమయ్యాయి,సంక్షేమ పథకాలు అమలు చేయలేదు అంటూ అసత్యారోపణలు చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్నారని చెప్పారు.ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తెప్పించడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.వైసీపీనేతలు అనవసరమైన ఆరోపణలు మానుకుని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించాలని ఆయన హితవు పలికారు.

ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు మదన్ జయరాం రెడ్డి మురళి నందకిషోర్ శివారెడ్డి రఫీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర, దేశాభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలు

- ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి కాలవలు ఏర్పాటు
- పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెల దిశా దశ మారుస్తాం
- మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మండిపల్లి లక్ష్మిప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు, చింతకుంటపల్లి, అనంతపురం ఈడిగపల్లి లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్ష్మి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా లక్ష్మిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. .పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు కూటమి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నామన్నారు.

పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.

ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీ నాయక్,ముక్తియార్, మసూద్ ఎమ్మార్వో మండల వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,టిడిపి కార్యకర్తలు, మండిపల్లిఅభిమానులు పాత్రికేయులు. నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

రామాపురం పోలీసులు అల్పపీడన ప్రభావం పై అప్రమత్తం

రామాపురం రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

రామాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అల్పపీడనం ప్రభావం పోలీస్ శాఖ వారు అప్రమత్తం అయ్యారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరకు రామాపురం ఎస్సై ఫోన్ నెంబర్. 9121100558, లక్కిరెడ్డిపల్లి సిఐ ఫోన్ నెంబర్. 9121100554 నెంబర్లుకు సమాచారం ఇచ్చి సహాయం పొందండి.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అక్టోబర్ 15 నుండి 18 వ తేదీ వరకు భారీ వర్షాలుకురిసేఅవకాశంఉన్నదనితెలియజేస్తున్నాము.

భారీ వర్షాలు, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాలప్రజలుఅప్రమత్తంగా ఉంటూ అందరికంటే ఎక్కువముందుజాగ్రత్తలుతీసుకోవాల నిసూచిస్తున్నారు

ప్రజలకు పోలీసువారి సూచనలు:

1. పాత భవనాలలో ఉండేవాళ్లు వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచన.
2. కృంగే స్వభావం ఉన్న నేల, ప్రదేశంలో నివాసములలో ఉన్నవారు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివసించేవారు కూడా అక్కడి నుంచి వెళ్లాలని సూచన.
1. వరద నీళ్లలోకి వెళ్లొద్దు, ముఖ్యంగా ప్రవహించే నీళ్లకు పిల్లలను దూరంగా ఉంచండి.
2. వరద నీటిలో నడవకండి లేదా డ్రైవ్ చేయకండి, రెండు అడుగుల లోతున్న వరద నీరు ప్రవహించు మార్గములలో వాహనాలలో ప్రయాణము చేయరాదు, నీటి ప్రవాహానికి కార్లు కూడా కొట్టుకుపోతాయి.
3. మీరు తడిసిన చేతులతో లేదా నీళ్లలో నిలబడి ఉంటే విద్యుత్ పరికరాలను తాకవద్దు, తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.
4. మురుగు కాలువలు, కల్వర్టులు మొదలైన వాటికి దగ్గరగా వెళ్లవద్దు.
5. విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు, గాలి, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.
6. కరెంటు ట్రాన్స్ఫర్ మరియు కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు
7. విద్యుత్ లైన్ కు మరియు ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లండి

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

- శాంతిభద్రతల విషయంలో కూటమి సర్కార్ వైఫల్యం...
- ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తోంది...
- తాడేపల్లి లోని వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి

తాడేపల్లి: జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 16 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. బుధవారం శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఈ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా నాలుగు నెలలు గడుస్తోంది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటినుంచిఅనేకసంఘటనలుజరుగుతున్నాయి.చంద్రబాబుప్రభుత్వంలోమహిళలు, చిన్నారులకు రక్షణ లేదు. శాంతిభద్రతలు అనేవి ఏపీలో లేవు. నందికొట్కూరు లాంటి ఘటనలు రోజూ ఎక్కడోచోట జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు నిందితు ప్రజలకు ఏది మంచి, ఏది చెడు అన్నది ఆలోచన చేసి పరిపాలన సాగించాలన్నారు. వాటన్నిటినీ వదిలేసి వైఎస్ జగన్ని ఎలా దూషించాలో టీడీపీ నేతలుఆలోచిస్తున్నారు.

మద్యాన్ని వ్యసనంగా మార్చొద్దు బాబూ...

2014-19లో అనేక డిస్టిలరీకు చంద్రబాబు అనుమతులు ఇచ్చారు. దీని వలన జనం రోగాలపాలు అయ్యారు. అందుకే జగన్ వచ్చాక 48 వేల బెల్టుషాపులు రద్దు చేశారు. జగన్ పాలనలో ఒక్క డిస్టలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు. దీనిపై ఎక్కడైనా చర్చకు మేము సిద్ధమే" అంటూ శ్రీకాంత్ రెడ్డి సవాల్ విసిరారు. గతంలో ఎన్టీఆర్ మద్యాన్ని నిషిధిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అలాంటి ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మద్యాన్ని ఏరులై పారించారు.ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాణ్యమైన మద్యం ఇస్తామని హామీ ఇచ్చి, తీరా ఇప్పుడు నాసిరకం మద్యాన్ని ప్రజలకు అంటగట్టి దోచుకోవాలని చూస్తున్నారు. కేరళ మాల్ట్ బ్రాండ్ 90 రూపాయలకు ఇస్తుంటే ఇక్కడ 99 రూపాయలకు పెంచారు. ఇదేనా నాణ్యమైన మద్యం అందిచటంఅంటే?. ఈవీఎంలను ఎలా టాంపరింగ్ చేయాలో కూడా లైవ్లో చాలామంది చూపిస్తున్నారు. ఇలాంటి వాటిపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.

జనాభిప్రాయంతో సంబంధం లేకుండా టీడీపీ గెలిచింది.అందుకేప్రజలప్రాణాలంటేనే లెక్కలేకుండా వ్యవహరిస్తున్నారు. టార్గెట్ పెట్టుకుని దోపిడీ చేస్తున్నారనిఆయనఆగ్రహం వ్యక్తం చేశారు.మద్యాన్ని దశల వారీగా నిషేదించాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటే..ఇవాళ చంద్రబాబు మద్యం షాపులకు టెండర్లు నిర్వహించి తన వారికి కట్టబెట్టారు. అంతటితో ఆగకుండా గ్రామీణ ప్రాంతాల్లోబెల్టుషాపుల సంస్కృతిని తీసుకువస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోతుంది, అన్ని రకాలుగా నష్టపోతారు. ఆర్థిక మూలాలు నాశమవుతాయి. కుటుంబాలు నాశనమై రోడ్డున పడే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆదాయమే ధ్యేయంగా కాకుండా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుపై దృష్టి పెట్టాలి.

చంద్రబాబుకురాజకీయాలేముఖ్యమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.టీడీపీనేతలుకమీషన్లుఇవ్వాల్సిందే అన్నట్లుగా బెదిరింపులకు దిగుతున్నారు.ఇలాంటి దారుణమైన సంఘటనలు దేశంలో ఎక్కడా జరిగి ఉండవు. చంద్రబాబు ఈ విషయంపై జోక్యం చేసుకొని ఆ పార్టీ వారిని కంట్రోల్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికే అమ్మఒడి, విద్యాదీవెన, రైతు భరోసా లాంటి పథకాలేవీ అమలు చేయడం లేదు. వైఎస్ జగన్ తొలి రోజునుండే మేనిఫెస్టోని అమలు చేశారు. ప్రజా శ్రేయస్సు గురించి ఆలోచనే ఉండదా చంద్రబాబూ?. ఎంతసేపూ దోపిడీ ఆలోచనలేనా?. మద్యాన్ని వ్యసనంగా మార్చ వద్దు. జేసీ ప్రభాకరరెడ్డిలాంటి వ్యక్తులు డైరెక్టుగా కమిషన్లు అడుగుతున్నారు. మద్యంలోనే 15 శాతం కమిషన్ అడుగుతున్నారంటే మిగతా వాటిల్లో పరిస్థితి ఏంటి?. జేసే లాంటి చాలామంది నాయకులు ఇలా బెదిరించిన వీడియోలు, ఆడియోలు వచ్చాయి. అయినా చంద్రబాబు వారిని ఎందుకు కట్టడి చేయటం లేదు?" అంటూ గడికోట శ్రీకాంత్ రెడ్డి నిలదీశారు.

ఈడీ క్లీన్ చిట్ ఇవ్వలేదు...

చంద్రబాబు అవినీతిపై ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తే..తనకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఈడీ క్లీన్ చిట్ ఇవ్వలేదని, ఆయన దోషి అని పక్కా ఆధారాలు ఉన్నాయని, ఈ కేసులో చంద్రబాబుకు శిక్ష తప్పదని గడికోట శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు.

దుర్గమ్మ కరుణా, కటాక్షంతోనే ఈ స్థాయికి వచ్చాను!

- రామబాణం కళాశాల ప్రాంగణంలో ఘనంగా అమ్మవారు ఊరేగింపు మహోత్సవం
- రెండుసార్లు ఎమ్మెల్యే చేసిన దక్షణ ప్రజలకు మేలు జరగాలి
- ఇప్పటికీ ఎమ్మెల్యే గానే ఆదరిస్తున్న వారి ప్రేమకు రుణపడి ఉంటా!
- దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,అక్టోబర్16 తల్లిదండ్రుల దీవెనలతో ఉన్నత ఉద్యోగం సాధించినప్పటికీ ఈ స్థాయికి ఎదగడానికి శ్రీ కనకదుర్గమ్మ కటాక్షమేనని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 104 లోగల వైజాగ్ డిఫెన్స్ అకాడమీ, రామబాణం కళాశాల ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ముగింపు, ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. 9 రోజుల ప్రత్యేక పూజలతో పాటు, నిత్య హోమం వైభవంగా జరిగింది. వాసుపల్లి గణేష్ కుమార్, ఉషా రాణి దంపతులు, కుమారుడు సూర్య, సౌందర్య రాశి, దంపతులు, అలాగే వాసుపల్లి మాతృమూర్తి అమ్మాజీ చిన్న కుమారుడు సాకేత్, కళాశాల సిబ్బంది అందరూ బుధవారం ఉదయం జరిగిన హోమంలో పాల్గొన్నారు. శ్రీ కనకదుర్గమ్మ ను ఆరాదిస్తూ ధూప దీప నైవేద్యాలతో పాటు అనేక రకాల పళ్ళు, ఫలహారాలు, వివిధ రకాల స్వీట్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పూజలో పాల్గొన్న వారందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఐదు ప్రాంతాలలో ఐదు కళాశాలాలు, 5వేల మంది సిబ్బంది, వేలాది మంది విద్యార్థులు, 11,500 తమ కళాశాల నుండి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు డిఫెన్స్, నేవి, ఆర్మీ, తదితర సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించి, వైజాగ్ డిఫెన్స్ అకాడమీ రామబాణం లాంటి విజయవంతమైన కళాశాలలో నడుస్తున్నాయంటే ఆ దుర్గమ్మ ఆశీస్సులతోనే అన్నారు. 30 ఏళ్లుగా దసరా ఉత్సవాలు చేస్తూ అమ్మవారిని క్రమం తప్పకుండా ఆరాధిస్తున్నామన్నారు. తనని రెండుసార్లు ఎమ్మెల్యేగా దీవించిన దక్షిణ ప్రజలు ఏప్పుడూ సుఖ సంతోషాలతో అమ్మవారి కరుణ కటాక్షం ఉండాలన్నారు. ఇప్పటికీ తనని ఎమ్మెల్యే గా అనుకుని, వివిధ సమస్యలు సాయం కోసం వస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే గానే చూస్తున్న తన దక్షణ ప్రజలకు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సీఎంగా కోరుకుంటున్న జగనన్న 2025 జమిలి ఎలక్షన్లో అత్యధిక సీట్లతో ముఖ్యమంత్రి కాబోతున్నారని అమ్మవారి పాదాలు ముద్దాడి చెబుతున్నానని స్పష్టం చేశారు. వంద రోజులు గడిచిన ప్రజలకు ఏమి చేయలేని కూటమి ప్రభుత్వం రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఎన్నో పథకాలు నేరుగా వారి అకౌంట్ల లోకి చెరవేసి ఆదుకున్న జగనన్న పై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ ప్రజలు జగనన్న ఉంటే వారి పిల్లలకు అమ్మ ఒడి, అక్క చెల్లెమ్మలకు ఆసరా, ఆటో కార్మికులకు అండగా 10,000 వివిధ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలుఅందుకునేవాళ్లమనివారేచెబుతున్నారన్నారు . జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే బుడమేరు వరద బాధితులకు మూడవ రోజే ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు అందేవని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఏదేమైనా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మళ్లీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డ్ ప్రెసిడెంట్లు కనక రెడ్డి, పీతల వాసు,లండ రమణ, దశమంతుల మాణిక్యాలరావు,ముజీబ్ ఖాన్, సకల భక్తుల ప్రసాద్ అమ్మాజీ,వద్దది దిలీప్, కోన శంకర్,భాను,గనగళ్ల రామరాజు, చింతూకాయల వాసు, కళాశాల సిబ్బంది, దక్షిణ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు హాస్పిటల్ ప్రైవేటుపరం చేయాలని టెండర్ రద్దు చేయాలి

అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసన

విశాఖపట్నం
పరిపాలన
పోర్టు హాస్పిటల్ ప్రైవేటుపరం చేయరాదు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు కష్టాలు మిగిల్చాయి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

లక్కిరెడ్డిపల్లి మండలంలో రెండు రోజుల నుంచి తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలు మండలంలోని వివిధ గ్రామాల్లో రైతుల వరి పంటలు నేలకు ఒరిగాయి ఇంతకు ముందు వర్షాలు లేక చాలామంది రైతులు పంట పెట్టలేదు, నీరు అందుబాటులో ఉన్న రైతులు కొందరు వరిపంట పెట్టుకుంటే ఇప్పుడు కురుస్తున్నటువంటి అకాల వర్షాలు కారణంగా పంట దెబ్బతిని రైతుల నష్టపోయారు మద్దిరేవుల గ్రామము, సోమలవాండ్ల పల్లె లోని తోట వెంకట శివమ్మ ,ఎకరా వరి సాగు చేయగా గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి అంతంత నేల పై పడిపోయింది పందిళ్ళ పల్లె గ్రామం బురుజు పల్లెలో వెంకటసుబ్బమ్మ పొలంలో గాలి బీభత్సానికి కరెంటు స్తంభాలు నాలుగు విరిగిపోయాయి
మండలంలోని, కర్నూతల, మద్దిరేవుల, అనంతపురం, పెద్దపల్లి గ్రామలలో చాలా వరకు వరి పొలం రైతులు నష్టపోయారు అలాగే గాలికి మామిడి కొమ్మలు, చెట్లు విరిగిపోయాయి వర్షం తగ్గిన తర్వాత అధికారులు తమకు న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు

నూతన చిల్లీస్ బార్ & రెస్టారెంట్ ను ప్రారంభించిన కొమెర, యెనుముల

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 16,
పల్నాడు జిల్లా,మాచర్ల.

పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్లీస్ బార్ & రెస్టారెంట్ ను బుధవారం మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు మంగమ్మ మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

30వ వార్డు లో జరిగిన మురుగు కాల్వలో పూడిక తొలగింపు కార్యక్రమం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 16,
పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని 30వ వార్డులో బుధవారం మురుగు కాలువ పూడిక తొలగించటం జరిగినది.
ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, మున్సిపల్ సిబ్బంది డిఈ, ఏఈ మరియు ఎన్డీయే కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

24, 25వ వార్డుల సచివాలయం లో వార్డు ప్రజల ఆరోగ్యం గురించి జరిగిన సమావేశం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 16,
పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని 24, 25వ వార్డుల సచివాలయం లో అంగన్వాడీ, శిశు సంక్షేమం, వార్డు ప్రజల ఆరోగ్యం గురించి బుధవారం 'యుహెచ్ ఎస్ ఎన్ సి" (UHSNC) మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా. చందు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోమటి. వీరు, జనసేన లక్ష్మణ్ ,తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

పోలీస్ లాంఛనాలతో కొండూరు సతీష్ రాజు కానిస్టేబుల్ అంత్యక్రియలు

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా కొండూరు సతీష్ రాజు తన విధులను ముగించుకొని తన స్వగ్రామం శిబ్యాల వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం నుంచి కింద పడి ఆస్పత్రి యందు చికిత్స పొందుతూ మృతి చెందారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు & డి.ఎస్.పి ఆదేశాలతో సీఐ వరప్రసాద్ మరియు సిబ్బంది తన స్వగ్రామం వైకుంఠ రాచపల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే పోలీసు శాఖ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పోలీస్ స్టేషన్ కి తరలింపు

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి .చంద్రశేఖర్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం గవరవరం గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తమకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఏపీ 37 డబ్ల్యూ 48 68 నంబరు గల టిప్పర్ లారీ మరియు డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై వి చంద్రశేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ కుమార్ తో పాటుగా. పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆముదం పంట లో సస్య రక్షణ

దొనకొండ అక్టోబర్ 16
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

మండలంలోని మల్లంపేట, రుద్రసముద్రం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఆముదం పంటలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ఎన్. లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. రుద్రసముద్రం, మల్లంపేట గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది

కార్యక్రమం లో రైతులు సాగు చేసిన ఆముదం, పోగాకు పంటలను రైతులతో కలిసి సందర్శించారు. మన మండలం లో ఈ సంవత్సరం ఆముదం సుమారు 700 ఎకరాల్లో ఆముదం పంట సాగుచేశారాని,పంటలో నామాల పురుగు, పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరచిన ఆకులని రైతులకి చూపించారు. ఈ పురుగులు ఆశిస్తే వెంటనే సస్యరక్షణ చేపట్టకపోతే తీవ్ర నష్టం కలిగిస్తాయని,

ఒకటి రెండు రోజుల్లోనే ఆకులన్నిటిని తిని వొట్టి ఈనెలని మాత్రమే మిగిలిస్తాయని చెప్పారు.
పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే ఇమామేక్టీన్ బెంజోఎట్ 100గ్రా. లేదా క్లోరాంట్రా నిలిప్రోలే 60 ఎంఎల్ లేదా ఫ్లూబెండమైడ్ 40 ఎంఎల్లో ఏదో ఒక మందు ను 100 లీటర్ల నీటిలో కలిపి సాయంత్రం వేళలో పిచికారి చేయాలి. రెండో సారి పిచికారి చేయాల్సి వస్తే ముందు వాడిన మందు కాకుండా మార్చి వేరే మందు ను ఉపయోగించాలి. ఈ కార్యక్రమం లో ఇరు గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, నాసర్ వలి, మురళి, విన్నిబాబు పాల్గొన్నారు.

ఎర్ర రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి.
ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ మురళీకృష్ణ

అక్టోబర్ 16 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).

బుధవారం ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవి పదవ వర్ధంతి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రం స్థూపం వద్ద పూలమాల సమర్పించడం జరిగింది. మరియు చింతపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ మురళి కృష్ణ మాట్లాడుతూ ఎర్ర రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిగొండ మురళీకృష్ణ,ఎర్ర కిరణ్ , చిన్న , మండలంలోని యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం.
పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్టోబర్ 16 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నలకు సైతం 500 రూపాయల బోనస్ గా ఇస్తుందని తెలిపారు.కనీసం మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.
ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం చూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్ లో కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ ప్రజా సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి .ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్,మాజి జడ్పిటిసి హరి నాయక్,మాజి సర్పంచ్ గిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు,మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : అన్నవరపు కనకయ్య

జనసముద్రంన్యూస్ ,పినపాక,అక్టోబర్ 16.
ప్రజాసమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని మాటలతోనే కాలక్షేమం చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. పినపాక మండలం ,బయ్యారం క్రాస్ రోడ్ లో గల ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎర్రజెండా పేద ప్రజలకు అండగా ఉంటుందని బూర్జవ పార్టీలతో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రజా సంక్షేమాన్ని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల వల్ల పేద ప్రజల తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, మడివి రమేష్, సిపిఎం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు : ఎస్సై రాజ్ కుమార్

జనసముద్రం న్యూస్ ,పినపాక, అక్టోబర్ 16.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం , బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ ,గంజాయి వినియోగం వలన దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు, బయ్యారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మల్సూర్ స్థానిక శ్రీవిద్య కళాశాలలో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి విద్యార్థులకు తెలిపారు. యువత మత్తుకులోనై వారి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అక్రమ మార్గంలో గంజాయి సరఫరా చేస్తూ జైళ్ళ పాలవుతున్నారన్నారు. యువకులు విద్యార్థులు మంచిగా చదువుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, అంతేగాని డ్రగ్స్ కు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజి పిఎస్సీ పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి(జనసముద్రం న్యూస్)అక్టోబర్ 16:
మండలంలోని కాట్నపల్లి గుమ్లాపూర్ గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావల్సిన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని సరియగు తేమ శాతంతో పాటు తప్ప తాలు లేకుండా తీసుకొచ్చి మొదటి రకం ధరను పొందేలా చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ధోరణిలో ఉంటుందని, కొనుగోలు చేసిన వారం రోజుల్లోపే ధాన్యం డబ్బులను ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మండల అధికారులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేర్వాల చంద్రారెడ్డి మృతి బాధాకరం
మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

జనసముద్రం అక్టోబర్ 16 డిండి : నల్లగొండ జిల్లా డిండి మండలం వావిల్ కోల్ గ్రామానికి చెందిన మాజీఉపసర్పంచ్పేర్వాలచంద్రారెడ్డి మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండజిల్లాఅధ్యక్షులు, దేవరకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం రవీంద్ర కుమార్ వావిల్ కోల్ గ్రామంలో చంద్రారెడ్డి మృతదేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.చంద్రారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్మండలపార్టీఅధ్యక్షులురాజనేనివెంకటేశ్వరరావు, టీవీఎన్ రెడ్డి, మాధవరం శ్రీనివాసరావు,పేర్వాల జంగారెడ్డి,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోక్సో చట్టం అమలు
మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండిలోని గర్ల్స్ హైస్కూల్లో మాదక ద్రవ్యాల మీద ట్రాఫిక్ రూల్స్ మీద మరియు పోక్సో చట్టం అమలు వివరాలపై విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ చొప్పదండి ఎస్ఐ అనూష సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతి మొదలుకొని ఢిల్లీ వరికైనా వెళ్లి.....

గుడివాడ ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. అక్టోబర్. 16.

నందివాడ మండలంలో పల్లె పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే....పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాము....

గత పాలకులకు తీరిక లేకపోవడంతో..... గుడివాడ అభివృద్ధికి వచ్చిన కోట్లాది నిధులు వెనక్కి వెళ్ళిపోయాయి...

గుడివాడ నియోజకవర్గ ప్రజల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని.... నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కరించడానికి అమరావతి మొదలుకొని ఢిల్లీ వరకైనా వెళ్లి కష్టపడతానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

నందివాడ మండలంలోని పెదలింగాల, చినలింగాల, పుట్టగుంట గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమాల్లో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు..... గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యేరాము ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పర్యటనలో భాగంగా రూ.25 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.

గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండగ సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పదే...పదే మంత్రుల

చుట్టూ తిరుగుతూ.... వారిని విసిగించైనసరే నిధులు సాధించుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు.

అభివృద్ధి కోసం ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుతెలిపారని..వారిఆకాంక్షలకు అనుగుణంగానే తాను పనిచేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు.

గత ఐదేళ్లుగా ఉన్న ప్రజాప్రతినిధికి తీరిక లేకపోవడంతో..... కోట్లాది రూపాయల కేంద్రం నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

పల్లె పండగ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ఎండిఓ మల్లీశ్వరి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యలమంచిలి సతీష్, చాట్రగడ్డ రవి, నంబూరి రాకేష్,యార్లగడ్డ రవి, పెద్ద లింగాల గ్రామ టిడిపి నాయకులు సర్పంచ్ కలపాల సుధారాణి, ఎక్స్ సర్పంచ్ కలపాల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ తాతినేని మురళి, కలపాల వీరభద్రరావు, కుంటం రాజు, వైస్ సర్పంచ్ గండికోటి రాంబాబు, కగ్గా రామారావు, చిన్న లింగాల గ్రామ టిడిపి నాయకులు..... సర్పంచ్ దాసం చిన్న రాంబాబు సర్పంచ్, ఎస్ఎంఎస్ చైర్మన్ కొలకలేటీ వెంకట సతీష్, ఆత్కూరి వెంకటరమణ...పుట్టగుంట గ్రామ టిడిపి నాయకులు ఇంటూరి రాజేశ్వరరావు, మద్దాలి ఇస్సాకు, దొడ్ల ప్రదిప్, కొడాలి రవికుమార్, ముదునూరి శేషగిరి, ఇంటి ప్రసాద్, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్ పలు గ్రామాల ఎన్డీఏ కూటమీ పార్టీల నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతనంగా విజయవాడలో ప్రతిభ సివిల్స్ అకాడమీ విద్యాసంస్థలు ప్రారంభోత్సవం

జనసముద్రం న్యూస్ బ్యూరో ఇంచార్జ్
పెనమలూరు నియోజకవర్గం కృష్ణాజిల్లా,
కృష్ణా జిల్లా, పెనమలూరు నియోజకవర్గం..

విజయవాడ అశోక్ నగర్ లో జంపాన సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా "ప్రతిభ సివిల్స్ అకాడమీ" ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మరియు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ

విజయవాడ లో ఈ అకాడమీ ప్రారంభించడం సంతోషం అని,గతంలో సివిల్స్ చదవాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్ళవలసి వచ్చేది..రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి టీడీపీ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది..గత ప్రభుత్వం హయాంలో వైసీపీ ప్రభుత్వం మొత్తం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించింది..వైసీపీ

ఆవలంబించినపద్ధతులవలన ఎయిడెడ్ పాఠశాలలు మూతబడి అనేక మంది రోడ్డున పడ్డారు.

.విద్య కోసం దాతలు ఇచ్చిన భూములను కూడా వైసీపీ ప్రభుత్వం కొట్టివేసింది

ఎటువంటి కనీస సదుపాయాలు లేకుండా ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశ పెట్టి విద్యార్థుల భవిష్యత్ ని ప్రశ్నార్థకంగా మార్చింది అన్నారు

నాడు నేడు పేరుతొ దోచుకున్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్నాం విద్యార్థులకు హామీ ఇచ్చారు అనంతరం జంపాన సుధాకర్ బృందాన్ని అభినందించారు

ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేర్చండి

- బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

- రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్.

అక్టోబర్ 16 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ భూస్థాపితం అయింది కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చేసింది తెలంగాణలో మనమే అధికారంలోకి రాబోతున్నాం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి ప్రతి క్రియాశీల కార్యకర్త 100 సభ్యత్వాలు చేయించండి భవిష్యత్తులో పార్టీ

బాధ్యతలు స్వీకరించాలన్న ప్రజాప్రతినిధిగా పార్టీ బీ ఫామ్ పొందాలన్న సొంత id లింకు పైన 100 సభ్యత్వాలు చేయాల్సిందే ప్రజలలోకి వెళ్ళండి ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేర్చండి అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు గారు, పోలేపల్లి మాజీ సర్పంచ్ కసోజు బ్రహ్మచారి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డాటి మధు,ఓబీసీ జిల్లా కార్యదర్శి వెన్న శేఖర్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాంగిర్ భాయ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్,రాజు, నిలా కార్తీక్,గంగళవెంకటయ్య, పాలకూర్ల రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి పొన్నంను కలిసిన నవాబుపేట కాంగ్రెస్ నాయకులు

గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రికి వినతి.

చిగురుమామిడి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఠాగూర్ నరేందర్ సింగ్ లు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవాబుపేట గ్రామ అభివృద్ధి కోసం ఎలక్షన్ ప్రచార ర్యాలీలో నవాబుపేట నుండి పొట్లపల్లి రోడ్డు కోసం గతంలో గ్రామ పక్షాన తెలియపరచడం జరిగిందని,ం

—జరాజేశ్వరి దర్శనం సులభతరం చేయగలరని విన్నపించినట్లు పేర్కొన్నారు.నవాబ్ పేట గ్రామంలో తక్కల్లకుంట కలదని అ కుంటను బతుకమ్మ కుంటగా చేయుటకు నిధులు మంజూరు,లైటింగ్ ఏర్పాటు చేయించగలరని మంత్రిని కోరినట్లు

చెప్పారు.ఈ కుంటను అనుకొని పెద్దమ్మ గుడి,మహంకాళి అమ్మవారి ఆలయం ఉందని ఆట్టి చెరువును అభివృద్ధి చేయలని,సుందరగిరి రోడ్డులో గల ఎల్లమ్మ గుడి వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాట్లు చేయించాలనిమంత్రికివివరించినట్లు పేర్కొన్నారు.

మల్లికార్జున స్వామి గుడి వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీ ఏర్పాట్లు చేయగలరని విన్నపించుకోవడం జరిగిందని చెప్పారు.మంత్రిసానుకూలంగాస్పందించి,సంబంధిత పై అధికారులను ఆదేశించినట్లు శ్రీనివాసరెడ్డి, ఠాగూర్ నరేందర్ సింగ్ తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తోనే సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.

ఘనంగా గుంతకల్లు టీడీపీ యమ్ యల్ ఏ పుట్టినరోజు వేడుకలు

హాజరైన పామిడి సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16 (పామిడి రూరల్) గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం జన్మదినం సందర్భంగా పామిడి మండల పరధి లో ఉన్నటువంటి పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, మరియు జి. కొట్టాల టిడిపి సీనియర్ కార్యకర్తలు, హరి కుమార్, మరియు తదితరులు ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,

ఏలూరుజిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొల్లు మోషే.

కొయ్యలగూడెం: బయ్యనగూడెం వద్ద బుధవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. మృతుడు రామానుజపురం గ్రామానికి చెందిన కొల్లు మోషే (30)గా పోలీసులు గుర్తించారు. ఎస్సై వి చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం బయ్యనగుడెం నుంచి రామానుజపురం సిమ్మెంట్ తూరను ట్రాక్టర్ పై తీసుకు వెళుతుండగా మృతుడు ట్రాక్టర్ పై నుండి కాలుజారి రోడ్డుపై పడడంతో తలకు బలమైనదెబ్బ తగలడంతో మోషే ఘటన స్థలంలోని మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం దుకాణం ఏర్పాటు పై మహిళలు ఫిర్యాదు

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 16,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,

ఏలూరుజిల్లా,కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం తహసిల్దార్ కార్యాలయంలో మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఫిర్యాదు చేస్తున్న మహిళలు , కన్నాపురం రోడ్డులోని వినాయక స్వామి గుడికి చేరువలో మద్యం దుకాణాన్ని ఏర్పాటును వ్యతిరేకిస్తూ దీనిని వెంటనే నిలుపుదల చేయాలంటూ స్థానికులు తహసీల్దార్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మద్యం దుకాణాన్ని దక్కించుకున్న సిండికేట్ వ్యక్తులు తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. ఇదే ప్రాంతంలో ప్రైవేట్ హాస్పిటల్ తో పాటు స్కూల్ మరియు కాలేజీ కూడా ఉన్నాయని మద్యం దుకాణం ఏర్పాటు వల్ల తమకు భద్రత లేకుండా పోతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా వీరికి మద్దతుగా పంచాయతీ వార్డు సభ్యులు గొలిశెట్టి ప్రసాద్, ఏలేటి భాస్కర్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొలిశెట్టి శ్రీనివాస్ మద్దతు ఇచ్చారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 16, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.

దుర్గి మండల పరిషత్ అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు , మండల పార్టీ కన్వీనర్ దుర్గెంపూడి జానకి రామయ్య , దుర్గి మండల టిడిపి నాయకులు లింగా రమేష్ , దుర్గి మండల జనసేన పార్టీ కన్వీనర్ తోటకూర శ్రీనివాసరావు, జడ్పిటిసి యలమంద, దుర్గి మండలం లోని శ్యామరాజుపురం, ధర్మవరం గ్రామ పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. శ్యామరాజుపురం 10 లక్షలు, ధర్మవరం 10 లక్షలు మొత్తం 20 లక్షల రూపాయలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు మరియు సిసి డ్రెయిన్స్ కు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ గ్రామపంచాయతీ లో "పల్లె– పండుగ– పంచాయతీ వారోత్సవాల" కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్డు కి శంకుస్థాపన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దుర్గి మండల ఏవో శివప్రసాద్ , ఏపీవోగంగనబోయిన.చిన్నవెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఈఈవిభూషణ్,పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు , ఆయా గ్రామ పెద్దలు, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఇతర అధికారులు, పాల్గొనడం జరిగింది.

అనంతపురం గ్రామంలో పొలంపిలుస్తోంది

రైతుల అవగాహన కార్యక్రమం

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

లక్కిరెడ్డిపల్లి డివిజన్ లో 16వ తేదీన లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామాలలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలంపిలుస్తోంది సమావేశం జరిగినది. ఇందులో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన,ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారురులు, పాల్గొని,రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికసమాచార పరిజ్ఞానాన్ని అందుబాటులో వుండే అంశాలు తెలియపరుస్తూ , తక్కువ పెట్టుబడి అధిక రాబడి ఎక్కువ నికర ఆదాయం దిశగా ఉండాలని ప్రోత్సాహించడం జరిగింది.. వివిధ పంటల సస్యరక్షణ చర్యలు గురించి లక్కీరెడ్డిపల్లి ఏ డి ఏ యమ్ జయరాణి రైతులకు తెలియ చేశారు.

ట్రాక్టర్లు, స్ప్రేయర్స్, తర్పాలిన్ సీట్స్, జింక్, పివిసి పైప్స్ కావాలని రైతులు అడిగారు. ప్రకృతి వ్యవసాయం లో, కషాయాల ప్రాముఖ్యత తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో సహాయ సంచాలకులు (వ్యవసాయ శాఖ)యమ్ . జయరాణి,మండల వ్యవసాయ అధికారి యమ్ రమేష్ బాబు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఏఈఓ కేరోలిన్,అనూష గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్, సాయి,నాగరాజుతదితరఅధికారులు, రైతులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram